www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

గురువారం 26 డిసెంబర్ 2024

సంపుటి :06 సంచిక : 208 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



భాజాప ఆధ్వర్యంలో

## ఘనంగా వాజ్పేయి శతజయంతి వేడుకలు

- మాజీ ప్రధాని వాజ్ పాయ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 25:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అదిలాబాద్

2 లో..

## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

- వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 ( వెలుతురు):** దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయి వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు.

2 లో..

## కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 ( వెలుతురు):** కేన్–బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ

2 లో..

## టియుటిఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 25:** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టియుటిఎఫ్ 2025 క్యాలెండర్ ను బుధవారం రోజున ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ తమ క్యాంప్

2 లో..

## నిరంతరం ప్రజా అభివృద్ధి దిశ గా కృషి చేయాలి

- రాహుల్ గాంధీ

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేఖ







RAHUL GANDHI
LEADER OF OPPOSITION
LOK SABHA

24th Dec, 2024

Dear Shri Ponnam Prabhakar,

I hope this letter finds you well. This is to acknowledge the receipt of your letter. I would like to congratulate the Telangana government on its progress towards fulfilling our guarantees. I appreciate the initiatives taken by the Transport department and the Backward Classes Welfare department.

I extend my best wishes to the Telangana government and hope you continue work towards realizing our vision of Nyaya.

Sincerely,

Rahul Gandhi

10 JANPATH, NEW DELHI – 110011


**( రాపర్తి భాస్కర్ గౌడ్) వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఏడాది పూర్తి చేసుకున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తు విజయవంతంగా ముందుకు వెళు తోంది. ఇందిరమ్మ రాజ్యంలో మీ మార్గదర్శకత్వంలో మరింత ముందుకు

2 లో..

# మాది పేదల ప్రభుత్వం

- పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
- మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సింఎం రేవంత్
- వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు





**(రాపర్తి భాస్కర్ గౌడ్) వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసాన్‌పల్లి ఏడుపాయల దుర్గా భవాని అమ్మవారిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధ వారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆశీర్వచనం అందించారు. అనంతరం జిల్లాకు సంబంధించి రూ.192 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మెదక్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలను కలుపుతూ రూ. 52.76 కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, రూ. 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణం, జిల్లా స్వయం సహాయ మహిళా సంఘాలకు రూ. 100 కోట్లతో బ్యాంక్ లింకేజీ చెక్ అందజేత, రూ. 35 కోట్లతో ఏడుపాయల వద్ద రోడ్డు విస్తరణ, డివైడర్ నిర్మాణం పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర

2 లో..

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

## బాధిత కుటుంబానికి 2కోట్ల సాయం

- ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ
- చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్

2 లో..



## హైడ్రా కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

- కమీషనర్ రంగనాథ్

- నూతన సంవత్సరం లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నా హైడ్రా
- ఫిర్యాదు దారులకు మొబైల్ లో సమాచారం అందుబాటులోకి
- 5 నెలల్లో చెరువులు, ఎఫ్ టి ఎల్ ల పూర్తి స్థాయి సమాచారం

2 లో..



**(రాపర్తి భాస్కర్ గౌడ్) వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:** జనవరి–2025 నూతన సంవత్సరంలో హైడ్రా ప్రజలకు ఓ శుభవార్త అందించింది, దీనికి సంబంధించి హైడ్రా కమిసినర్ రంగనాథ్ తెలిపిన వివరాల ప్రకారం నగరం

## వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి

### కిషన్ రెడ్డి, లక్ష్మణ్ లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సంజయ్

- అంబేద్కర్ ను అవమానించిన పార్టీ కాంగ్రెస్సే
- 1954 నుండి 88 వరకు నెహ్రూ, ఇందిరసహా 21 మందికి భారత రత్న ఇచ్చారు...
- కానీ బాబాసాహెబ్ ను ఎందుకు విస్మరించిందో కాంగ్రెస్ చెప్పాలి
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ
- దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి
- సిద్ధాంతానికి, నైతిక విలువలకు కట్టుబడి ప్రధాని పదవినే త్యజించిన మహనీయుడు
- వాజ్ పేయి ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం
- కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

# అబద్ధాల్లో కాంగ్రెస్ కు 'ఆస్కార్' అవార్డు ఇవ్వొచ్చు



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్... నేడు ఆయనపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. అబద్దాలను ప్రచారం చేయడంలో కాంగ్రెస్ గోబెల్స్ ను మించి పోయిందని, అబద్దాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి వస్తే.. అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. నేడు అంబేద్కర్ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ హయాంలో భారతరత్న అవార్డు అంబేద్కర్ కు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. “పార్టీ 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరా, కామరాజ్ సహా 21 మందికి భారతరత్న అవార్డును ప్రకటించారు. కానీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు మాత్రం ఇవ్వలేదు. ఆయన ఎందులో తక్కువ. ఆయన చేసిన తప్పేంది?”అని ప్రశ్నించారు. బుధవారం రోజున వాజ్ పేయి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తదితరులతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

2 లో..

## మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం

- నడ్డా నివాసంలో ఎన్డీఏ పక్షాల భేటీ
- అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు



**న్యూఢిల్లీ,డిసెంబర్25( వెలుతురు):** పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు ఢిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్టు

2 లో..

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

- పోలవరం సమా పలు అభివృద్ధి పథకాలపై చర్చ
- బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు పెంచాలని వినతి
- 8న రైల్వేజోన్ శంకుస్థాపనకు ప్రధానికి ఆహ్వానం

2 లో..



**న్యూఢిల్లీ, డిసెంబర్25 ( వెలుతురు) :** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోడీని సీఎం కోరినట్టు తెలిసింది. గత ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు పనుల్లో

## బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ పాలక వర్గం

- పురంధేశ్వరి సమక్షంలో చేరిన ఛైర్మన్
- అవినీతిరహిత పాలన అందిస్తున్న బిజెపి
- మరో రెండు పర్యాయాలు అధికారం బిజెపిదే
- ఎంపి పురంధేశ్వరి స్పష్టీకరణ

12 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

## కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్–బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.

## భాజాప ఆధ్వర్యంలో ఘనంగా వాజ్పేయి శతజయంతి వేడుకలు

ఎమ్మెల్యే పాయల్ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రధానిగా ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటేరియన్ గా భారత దేశానికి అనేక సేవలు అందించారని ఆయన అన్నారు అదిలాబాద్ జిల్లాతో ఆయనకు అవినావ భావ సంబంధం ఉందని జాతీయ రహదారి నిర్మాణం తో పాటు సజలధార పథకానికి బేల మండలం ఆవాల్పూర్ గ్రామంలోనే శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు అదిలాబాదులో ఒకరోజు బస కూడా చేశారని ఆయన అన్నారు వాజ్పేయి గారి ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం వల్లనే భారతదేశం ఆర్థిక వ్యవస్థలో ఐదో స్థానానికి చేరిందని ఆయన అన్నారు ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు వరుసలో చివరి వ్యక్తి వరకు చేరాలనేది ఆయన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం. వేణు గోపాల్. చిలుకూరి జ్యోతి రెడ్డి . లాలమున్న భాజాపా నేతలు మయూర్ చంద్ర. ,జోగు రవి, ప్రవీణ్. భీమ్సేన్ రెడ్డి. రాకేష్. సోమ రవి.తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం ప్రజా అభివృద్ధి దిశ గా కృషి చేయాలి

వెల్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి రాసిన లేఖకు ప్రతిస్పందనగా రాహుల్ గాంధీ స్పందించి లేఖ రాశారు,రాహుల్ గాంధీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాసిన లేఖలో ప్రస్తావించిన విషయం ప్రకారం హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. రవాణా శాఖ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేపట్టినకార్యక్రమాలను నేను అభినందిస్తున్నాను.నేను తెలంగాణ ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మా దార్శనికతను సాకారం చేసే దిశగా మీరు నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నానంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు,

## టియుటిఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

ఆఫీసులో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టియుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోనే కాకుండా సామాజికస్పృహ తో అనేక కార్యక్రమాలు చేస్తూ ఉండడం అభినందనీయమని, తన దృష్టికి తీసుకువచ్చిన ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను మంజూరి చేయించుటకు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారావు గారిని కలిసి మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా టియుటిఎఫ్ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్ రెడ్డిలు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాథోడ్ బలి రామ్, ముసుకు సంజీవరెడ్డి, పెంట చంద్రమోహన్, యాళ్ల లింగారెడ్డి, పండరినాథ్, నాగన్న, చాట్ల స్వామి, భోజరెడ్డి, చంద్ర కిరణ్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**హైదరాబాద్,డిసెంబర్25( వెలుతురు):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరఫున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని,. బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. 'నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడింది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, 'పుష్ప 2' నిర్మాతలు, దర్శకుడు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలం కలిసి వెళ్తాం. గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని దిల్ రాజు తెలిపారు.ఎఫ్‌డీసీ ఛైర్మన్ అయినందుకు సీఎంను కలుస్తున్నారా? ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య చోటుచేసుకున్న పరిణామాల గురించి వెళ్తున్నారా? అని దిల్ రాజును మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తాను చిత్ర పరిశ్రమ వ్యక్తినని, ఇండస్ట్రీ–ప్రభుత్వం మధ్య వారధిగా ఉండాలని సీఎం బాధ్యత ఇచ్చారని, అదే చేస్తున్నానన్నారు. అల్లు అర్జున్‌ను కలిశారా అని అడగ్గా ఇంకా లేదని, త్వరలోనే కలుస్తానని చెప్పారు.

## హైడ్రా కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

లోని ట్యాంక్ బండ్,బుద్ధ భవనం హైడ్రా ప్రధాన కార్యాలయం లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు, అలాగే హైడ్రా కు ఇప్పటికే 6 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు, ప్రజావాణిలో అందుబాటులో అధికారులు లేకుంటే సంబంధిత అధికారి మొబైల్ నెంబర్ 7207923085 కు సంబంధించిన ఫిర్యాదు సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు, అలాగే హైదరాబాద్ నగరం తో పాటుగా ఓ ఆర్ ఆర్ వలయం వరకు ఉన్న అన్ని చెరువుల మ్యాప్ లను ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లుగా రంగనాథ్ వివరించారు,మరో 5 నెలల్లో పూర్తి స్థాయిలో చెరువుల ఎఫ్ టి ఎల్, ఇతర బఫర్ జోన్ల పై సమగ్ర సర్వే నివేదిక విడుదల చేస్తామని తెలిపారు, తద్వారా ప్రజలకు మెరుగైన సమాచారం అందించేందుకు వీలుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు,తాము అందించే యాప్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం లభిస్తుందని రంగనాథ్ తెలిపారు,

# మాది పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రులు దామోదర రాజనర్సింహ,కొండా సురేఖ ,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీలు రఘునందన్ రావు ,సురేష్ కుమార్ షెట్కర్ ,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే రోహిత్ రావు లతో పాటు జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు ఉన్నారు. వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా





నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు.శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# అబద్దాల్లో కాంగ్రెస్ కు 'ఆస్కార్' అవార్డు ఇవ్వొచ్చు



(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం వారితో కలిసి బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషం. భారతదేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి. దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి. ప్రోక్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన వారి చలువే. పార్లమెంట్ లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి. అంబేద్కర్ స్ఫూర్తితో వాజ్ పేయి నడిచారు. వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీజీ. అనేక అభివృద్ధి, సంక్షేమ



పథకాలను అమలు చేస్తున్న నాయకుడు. నాటి కేసీఆర్, నేటి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు 70 ఎంఎం సినిమాలు, గ్రాఫిక్స్ చూపుతూ ప్రజలను మోసం చేస్తోందే తప్ప ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. అంబేద్కర్ విషయంలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. అబద్దాలను ప్రచారం చేయడంలో ఆస్కార్ ను మించి అవార్డు ఇవ్వాల్సి వస్తే అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓడించేందుకు స్వయంగా నెహ్రూ ప్రచారం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ వరకు 21 మందికి భారత రత్న ఇస్తే... అంబేద్కర్ కు మాత్రం ఆ అవార్డు ఇవ్వకుండా అవమానించిన మోసపూరిత పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న పార్టీ బీజేపీ. అంబేద్కర్ పంచ్ తీర్థ్ ను ఏర్పాటు చేసి ఆయన ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్న పార్టీ బీజేపీ. వారికి భారత రత్న అవార్డు ఇచ్చి గౌరవించిన పార్టీ బీజేపీ.

## మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిసింది. వాజ్‌పేయీ శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్టు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్టు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్‌ఎల్‌ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి..)

పురోగతిని చంద్రబాబు వివరించినట్టు సమాచారం. దాదాపు గంటకు పైగా ప్రధానితో చంద్రబాబు సమావేశం కొనసాగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశంలో పలు అంశాలు చర్చించారని సమచారం. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై భేటీలో చర్చించినట్టు సమాచారం. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యేందుకు వెళ్లారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ ఏపీలో పర్యటించనున్నారు. జనవరి 8న ప్రధాని మోడీ ఏపీ పర్యటనకు రానున్నారు. రూ. 85 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిసింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విశాఖ రైల్వే జోన్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ నిర్మించే ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. నవంబరులో జరగాల్సిన ప్రధాని పర్యటన తుఫాన్ కారణంగా వాయిదా పడడంతో శంకుస్థాపనలు నిలిచిపోయాయి. తాజాగా జనవరి 8న ప్రధాని మోడీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి లోకేష్‌తో పాటు, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ పర్యవేక్షిస్తున్నారు. శంకుస్థాపనల కార్యక్రమంలో ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం మండలంలో పూడిమడకలో ఎన్టిపిసి నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో పాటు, మరికొన్ని ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు చేయనున్నారు. సుమారు రూ.85 వేల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖను గ్రోత్ హబ్‌గా కేంద్రం ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఏపీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రధాని సహా కేంద్ర మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తు?న్నారు. ప్రధాని మోడీతో సీఎం సమావేశమయ్యారు. పలు అంశాలను చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఏపీ పర్యటనకు రావాలని ప్రధాని మోడీని స్వయంగా ఆహ్వానించినట్లు సమాచారం. పోలవరం నిర్మాణం వేగంగా జరిగేలా ఆర్థిక వనరులు సమకూర్చాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఇతర ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. పలు ఇతర ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం పై ప్రధానికి వివరించారు. అంతకు ముందు ఢిల్లీలోని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార నివాసానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ విచ్చేశారు. సీఎం చంద్రబాబుతో రైల్వే మంత్రి భేటీ అయ్యారు. ఏపీలోని పలు రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ కి అవార్డు రావడం సంతోషం

- మంత్రి పొన్నం

- **హుస్నాబాద్ మున్సిపాలిటీ కి కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ లో అవార్డు చేంజ్ మేకర్స్ కాంక్లేవ్-2024**



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:**
హుస్నాబాద్ మున్సిపాలిటీ కి కేంద్ర ప్రభుత్వం స్వచ్చ భారత్ మిషన్ లో భాగంగా చేంజ్ మేకర్స్ కాంక్లేవ్ -2024 లో హుస్నాబాద్ మున్సిపాలిటీ కి అవార్డు రావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తంచేశారు, దేశ వ్యాప్తంగా ఎంపికైన వంద మున్సిపాలిటీ లో హుస్నాబాద్ కి స్థానం దక్కడం ఆనందంగా ఉందన్నారు,హుస్నాబాద్ మున్సిపాలిటీ కి అవార్డు రావడం పట్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులను, శానిటేషన్ సిబ్బందినీ ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ముఖ్య అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రాకకోసం ..

## మెదక్ నగరాన్నే మూసేశారంటూ ప్రజల ఆగ్రహం




( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:**
రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన సందర్భంగా మెదక్ కు వెళ్లే మార్గంలో ఉన్న పలు దారులను సుమారుగా 40 నిమిషాల పాటు మెదక్ వచ్చే అన్ని మార్గాలను పోలీసులు మూసివేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు దీంతో పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు వెంటనే స్పందించిన పోలీసులు తమకు సహకరించాలని ముఖ్యమంత్రి వచ్చాడు.మాకు పై నుండి ఆదేశాలు ఉన్నాయి, మీరు లోపలికి వెల్లద్దు అంటూ నిలిపివేసిన పోలీస్ అధికారులు,ముఖ్యమంత్రి పోయే వరకు మేము వాహనాలను, నార్మల్ ప్రజలను అనుమతి ఇవ్వం అంటూ హుకుం జారీచేశారు,పోలీసుల చర్యలతో ప్రజలు , వాహనదారులు అసహనం వ్యక్తంచేశారు

# వరంగల్ హై వే పై ప్రమాదం- ఇద్దరు మృతి

- **పలువురికి తీవ్రగాయాలు**





( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:**
హైదరాబాద్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట ఆలయానికి బయలు దేరిన వ్యక్తులు కొందరు గాయాలపాలు కాగా ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన జరిగింది, ఈ సంఘటన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న బారికేడ్లను ఇన్నోవా కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు, ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు, కాగా మృతులు ఇద్దరు హైదరాబాద్ కు చెందినవారు, అలాగే గాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు ,కాగా కారు డ్రైవర్ రహీం తో పాటు యశ్వంత్ అనే వారు మృతి చెందారు, నితీష్. సాకేత్,శ్రీను, ముని జయంత్,అర్జున్ లకు తీవ్ర గాయాలయ్యాయని సమాచారం.వీరంత హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట కు కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది,

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల,డిసెంబర్ 25 ( వెలుతురు):**
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 14 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 67,209 మంది దర్శించుకోగా 22,708 మంది తలనీలాలు సమర్పించుకున్నారు . భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.23 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# ఏడాదైనా చాయ్ తాగే సమయం దొరకలేదా..

## సీఎంకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్న

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 25:**
అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు.. ఛాయా తాగే లోపు జీవో ఇప్పిస్తాం అన్న సీఎం సంవత్సరమైనా ఇంకా చాయ్ తాగే సమయం దొరకలేదా అని ఎద్దేవ చేశారు కలెక్టరే ఎదుట కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావ ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్తున్నా సీఎం నాడు టెంట్ కింద హామీ ఇచ్చినప్పుడు రాష్ట్ర పరిస్థితి కనిపించలేదా అని ప్రశ్నించారు కోర్టు పేరుతో సాకులు చెప్తున్నా ప్రభుత్వం కోర్టు పరిధిలో లేని సమస్యలు పరిష్కరించవచ్చు కదా అని ప్రశ్నించారుఉద్యోగులు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కావని.. న్యాయపరమైనా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు ఎవరు అధైర్య పడద్దని తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఒకటి రెండు రోజులు సీఎంతో నేరుగా ఫోన్లో మాట్లాడుతానని తెలిపారు బుధవారం రోజున సాయంత్రం తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షునితో బహిరంగ లేఖ రాయిస్తామని చెప్పినా ఆయన టెంట్ లోనే నేరుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఉద్యోగులకు ధైర్యం



ఇచ్చారు, పార్టీ తరఫున రూ.. 25వేలు ఆర్థిక సాయం ప్రకటించారుకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, రమేశ్ .నగేష్, వేణు గోపాల్.లాలా మున్న తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల దేవస్థానంలో ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు



- **పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
- **ఘనంగా స్వాగతం పలికిన స్థానిక నాయకులు**

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 25:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక





హెలికాప్టర్లో 12: 20 నిమిషాలకు ఏడుపాయలకి చేరుకున్నారు. సీఎంతో పాటు రెవిన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పి. సి.సీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏడుపాయల దేవస్థానానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులకు ఎంపీ రఘునందన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులతో కలిసి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి గర్భ గుడిలోకి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్గ భవాని మాత కు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి, ఆలయ పూజారుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.750 కోట్ల పైచిలుకు విలువైన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల లో శంకుస్థాపన చేశారు. ఇందులో మెదక్ ఇందిరా మహిళా శక్తి భవనానికి 5 కోట్లు, ఏడుపాయలలో బీ టీ రోడ్డు, డివైడర్, హై మాస్ట్ లైట్ల ఏర్పాటు కోసం రూ.35 కోట్లు, వివిధ గిరిజన తండాల అభివృద్ధికి రూ.45.32 కోట్లతో రోడ్ల నిర్మాణం, అర్అండ్ బీ రోడ్ల నిర్మాణం పనుల కోసం రూ.7.44 కోట్లు, శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న మెదక్ చర్చికి సుమారుగా 29.1850 కోట్లరూపాయలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్కూల్.203కోట్లు వంటి పనులు ఉన్నాయి. స్వయంసహాయక గ్రూప్ లకు బ్యాంకు లింకేజ్ కోసం 100 కోట్ల రూపాయల చెక్కును ముఖ్య మంత్రి అందచేసారు. అనంతరం మెదక్ చర్చికి బయలుదేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నీలం మధు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు, సోమన్న గారి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, నాయకులు గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవన్న గారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం ఉంది



- **తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**
- **క్రిస్టమస్ వేడుకలు, మెదక్ చర్చి 100 సంవత్సరాల వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**
- **చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు.**
- **మెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**మెదక్, వెలుతురు డిసెంబర్ 25:-**
మెదక్ చర్చితో తనకు విడదీయరాన్ని అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ సిఎస్ఐ లో జరిగిన క్రిస్టమస్ వేడుకలు చర్చి ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులను



ఉద్దేశించి మాట్లాడారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగ నిర్వహించుకోవడం సంతోషం గా ఉందన్నారు. ప్రజలందరికి భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేళ్లు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది అన్నారు. అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. ఈ చర్చికి తనకు గొప్ప అనుబంధం ఉంది అని పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఏసుక్రీస్తు ఆశీస్సులు తీసుకున్నానని అప్పుడు జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను వచ్చే ఏడు ముఖ్యమంత్రి హోదాలో చర్చికి రానున్నట్లు ఆరోజే తెలిపిన తెలిపినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుందన్నారు. పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ మంది లబ్ది పొందుతున్నట్లు తెలిపారు. ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు తెలిపారు. ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని తీసుకొచ్చింది అన్నారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అన్నారు. అందులో భాగంగా 2918.50 లక్షలతో మెదక్ చర్చి లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్కు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ,ఎల్లారెడ్డిఏం ఎల్ ఏ మదన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, శాసనసభ్యులు మదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## అబద్ధాలతో ఎంతకాలమీ పాలన !

అందమైన వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోందని బిజెపి శ్రేణులు పదేపదే ప్రచారం చేస్తున్నారు. గత పదేళ్లలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంలో బిజెపి నేతలు విఫలంఅ వుతూనే ఉన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి పట్టింపు లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్నారు. నిజానికి వికసిత భారత్ లక్ష్యం అయివుంటే ద్రవ్యోల్బణం ఎందుకు దాడి చేస్తోంది. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. నిరుద్యోగం ఎందుకు తాండవిస్తోంది. వీటన్నిటికి పరిష్కారం చూపడంలో మోడీ విఫలం అయ్యారనే చెప్పాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపలేక పోతున్నాం. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపోదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాలన జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. **2014**కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న మోడీ.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. గత **20** ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. **80** కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతక గలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. **2047** నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో **25** కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే **80** కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నా మని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజల ను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటికల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా **60** వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే **2047** నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి.

# గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

- **విఆర్‌వో, విఏవోలతో మళ్లీ గాడిన పడేసే యత్నం**

**హైదరాబాద్,డిసెంబర్25 వెలుతురు:** పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. రికార్డులకు భద్రత లేకుండా పోయింది. భూముల లెక్కాపత్రం లేదు. జమాబందీ వల్ల భూములు, ప్రభుత్వ ఆస్తులకు లెక్క గట్టేవారు. సరిహద్దులు పక్కాగా ఉండేవి. కానీ అవన్నీ దెబ్బతిన్నా, వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. కెసిఆర్ హయాంలో విఆర్‌వో వ్యవస్థ రద్దుతో ఉన్నది కూడా మాయం చేశారు. దీంతో తెలంగాణలో భూదోపిడీ కేసులు పెరిగాయి. ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు మాయమయ్యాయి. దీనికి సమాధానం చెప్పకుండా ధరణి పేరుతో మరింతగా దోపిడీ చేశారు. ఈ క్రమంలో మళ్లీ గ్రామీణ రెవెన్యూ వ్యవస్థకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ధరణిని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో లాంటి కీలక వ్యవస్థను రద్దు చేసింది. వాటి స్థానంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. ఆ సమయంలో వీఆర్వోలు, వీఆర్ఏ లను ఇతర శాఖలకే కేటాయించారు. ఆ సమాచారాన్ని సేకరించి అర్హత ఉన్న ఉద్యోగులను తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా విధుల్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిసెంబర్ 28 నెలలోగా అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పెట్టాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో మొత్తం 10,911 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. వారిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు




కసరత్తు మొదలైంది. వారికి తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది. లేకపోతే రెవెన్యూ శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఏదైనా కొత్త పేరుతో వారికి తిరిగి రెవెన్యూ అధికారులుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్ఏ, వీఆర్వోలను రెవెన్యూ శాఖలో గతంలో నిర్వహించిన విధులు అప్పగించనున్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో అధికారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంతో పాత ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి.

ఈ నెల 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు గడువు విధిస్తూ తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి అదే పోస్టుల్లోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. జూనియర్ రెవెన్యూ అధికారి పేరుతో ప్రతి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా భూమి సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. ధరణి కారణంగా వేలాది మంది భూములు కోల్పోయారని, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించి సమస్య పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.

# పంచాయితీ ఎన్నికల హడావిడి


- **రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో గుబులు**

**నిజామాబాద్,డిసెంబర్25 వెలుతురు:** గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. మరోవైపు పంచాయతీ రిజర్వేషన్లు స్థానిక పార్టీ నేతలను టెన్షన్ పెడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్ పదవీ కాలం ముగియగా అప్పటి నుంచి పల్లెల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో యంత్రాంగంతో పనులు చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీ ఎన్నికలకు రెడీ అయింది. బీసీ రిజర్వేషన్ పెంచడానికి కులగణన చేపట్టి బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్ను అపాయింట్ చేసింది. ప్రతి పనీ పార్టీలకు తెలిసేలా పారదర్శకంగా చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే టైంకు అన్నీ సిద్ధం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇసి అందుతున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు గ్రౌండ్‌లో అమలు చేస్తూ రిపోర్టు పంపుతున్నారు. రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయోనని రాజకీయ పార్టీల్లో చర్చ




జరుగుతోంది. పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తారు. బ్యాలెట్ పూపర్ పై సింబల్స్ మాత్రమే ఉంటాయి. వాటిపై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఉండవు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులే తమకు కేటాయించిన గుర్తులు ప్రచారం చేసుకుంటారు. నిబంధనలను అనుసరించి ఇప్పుడు మొత్తం 30 గుర్తులతో బ్యాలెట్‌లు రూపొంద నున్నాయి. గత ఎలక్షన్‌లో బ్యాలెట్‌పేపర్ల కోసం ఉపయోగించిన బాక్స్‌ల రిపేర్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జడ్పీ ఆఫీస్?లో భద్రపర్చిన పోలింగ్?బాక్స్ ల్లో అదనంగా ఉన్నవాటిని వారం కింద పొరుగు జిల్లాలకు తరలించారు. పెంచిన15 గ్రామ పంచాయతీలు కలిపి జిల్లాలో మొత్తం 545 పంచాయతీలు, 5,022 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లుగా 8,30,580 తేలారు. వారిలో పురుషులు 3,87,017, మహిళలు 4,43,548, ఉన్నారు. ప్రతి 600 మందికి ఒక పోలింగ్ సెంటర్ చొప్పున మొత్తం 5,053 సెంటర్లను ప్రకటించారు. ఆ లిస్టును ఎంపీడీవో, గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో అంటించారు. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తారు.

# శబరిమలకు పోతెత్తుతున్న భక్తులు



## మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య

**తిరువనంతపురం,డిసెంబర్25 వెలుతురు:** శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తుతున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు. మకరజ్యోతికి ముందే దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీంతో పంబాతీరం భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది. సన్నిధానాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య రోజుకు లక్ష వరకు ఉంటోందని అంచనా. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందుస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇకనుంచి రోజురోజుకూరద్దీ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. క్రమంగా భక్తుల సంఖ్య లక్షవరకు చేరుకుంటోంది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్దీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కేరళ ప్రభుత్వం ఆదేశించినా.. పోలీసులకు –దేవస్థానంకు మధ్య సమన్వయం కొరవడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే మకర జ్యోతి నాటికి పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. మొత్తంగా అయ్యప్పల రాక రోజురోజుకూ పెరుగుతోంది.

# ఉప్పరపల్లి లో ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి శతజయంతి

**రాజేంద్రనగర్ వెలుతురు డిసెంబర్ 25:**
ఉత్సవాలు.పాల్గొన్న బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఉప్పరపల్లి రాజేంద్రనగర్ డివిజన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో అరల్ బిహారీ వాజపేయి 100 వ జన్మదిన వేడుకలు,శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ,జనసంఘ్ వ్యవస్థాపక సభ్యునిగా,అత్యంత పిన్నవయసు ఎంపీ గా,భారత దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ని మట్టికరిపించి 5 ఏళ్ల ప్రధానమంత్రి గా ఉన్న అటల్ బిహారీ వాజపేయ్ గారి జీవితం బీజేపీ లో ఉన్న ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు.ఒక పక్క కార్గిల్ యుద్ధం,ఒక పక్క కుట్ర రాజకీయాలు,ఒక పక్క దేశ ఆర్థిక పరిస్థితి ,వీటన్నిటిని తట్టుకుని నిలబడి వాజపేయ్ గారు స్వర్ణచతుర్భుజి,ప్రధానమంత్రి గ్రామీణ యోజన, పోఖ్రాన్ లో అణు ప్రయోగం,ఇలాంటి ఎన్నో ఘన విజయాలు ఈ దేశానికి అందించి పెట్టారు అని అన్నారు. దేశం,పార్టీ,తర్వాతనే తాను అనే బీజేపీ నినాదం మనసా వాచా కర్మణా పాటించిన నాయకుడు భారతరత్నం వాజపేయి గారు అని కొనియాడారు.దేశం లో ఎన్నో పార్టీలు పుడుతున్నాయి ఎన్నో పార్టీలు మాయమా అవుతున్న ఈ తరుణం లో జనసంఘ్ నుంచి మొదలుకుని భారతీయ జనతా పార్టీ ప్రపంచంలో అతి పెద్ద పార్టీ గా ఉంది అంటే దానికి వాజపేయి గారి మహనీయుల కృషి కారణం అని బొక్క బాల్ రెడ్డి భావోద్వేగం తో చెప్పారు అటల్ జీ విజన్ ని మోడీ గారి నాయకత్వమలో కార్యకర్తలు నాయకులు అందరూ ముందుకు తీసుకువెళ్లాలి అని,ఈ దేశం సుస్థిర అభివృద్ధి,సుపరిపాలనలో మరింత ముందుకు వెళ్ళాలి అని బొక్క బాల్ రెడ్డి తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారువై శ్రీధర్ కొమురయ్య మల్లేష్ యాదవ్ రాజశేఖర్ శ్రీకాంత్ రెడ్డి విట్టల్ బాలకృష్ణ పవన్ మల్లేచారి ప్రకాష్ వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి వంశీ పవన్ సాగర్ నర్సింగ్ కర్ణాకర్ పెంటా రెడ్డి అనేకమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## నూతన చట్టాల బుక్స్ ను సామాజిక ఉద్యమకారులకు అందజేత



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:**
హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారు వారి తల్లిదండ్రుల (రాపోలు రాములు & రామ లక్ష్మీ) జ్ఞాపకార్థం నూతన చట్టాల బుక్స్ ను సామాజిక ఉద్యమకారులకు అందజేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ వారి తల్లిదండ్రుల యొక్క జ్ఞాపకార్థం నూతన చట్టాలకు సంబంధించిన బుక్స్ ను సామాజిక ఉద్యమకారులకు మరియు గతంలో ఎంతోమంది న్యాయవాదులకు అందజేశారని ఇది హర్షించదగ్గ విషయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తన క్యాంప్ ఆఫీస్ లో మైనారిటీ సోదరులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:**
బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ క్రిస్మస్ పండుగ సందర్భంగా తన క్యాంప్ ఆఫీస్ లో మైనారిటీ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి డివిజన్ మైనారిటీ సోదరులందరికీ క్రిస్మస్ మరియు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, సందీప్, హితేష్, రాబిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన చుక్క గిరి



**వెలుతురు, హైదరాబాద్,డిసెంబర్ 25:**
క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రిసిటీ సంస్థ నాయకుడు చుక్క గిరి క్రిస్టియన్ సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని గిరి అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందని గిరి పేర్కొన్నారు.ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగానిలుస్తుందని చుక్క గిరి అన్నారు. క్రిస్మస్ వేడుకలను రాష్ట్రమంతా ఆనందంగా జరుపుకోవాలని గిరి పిలుపునిచ్చారు.

## నల్గొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బందికి స్వెటర్ల పంపిణీ



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 25:**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గ్రేటర్ నల్గొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వెటర్లను పంపిణీ చేశారు. పెద్ద అంబర్ పేట్ లో లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు, అలాగే ఈ సందర్భంగా మున్సిపాలిటీ లో విధులు నిర్వహించే 2 వందల మంది వివిధ రకాల సేవలు అందిస్తున్న సిబ్బందికి స్వెటర్లు ను పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ నిర్వాహకులు,ఈ కార్యక్రమంలో నల్గొండ లయన్స్ క్లబ్ ప్రతినిధులు మోహన్ రావు, కృష్ణా రెడ్డి,సంజీవ రెడ్డి.రాజలింగం, భాస్కర్,లింగయ్య లతో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు,

## వాజపాయ్ సేవలు చిరస్మరణీయం

● పేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్




**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 25 :**
మెదక్ జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. దివంగత మాజీ ప్రధాని.. భారతరత్న.. అటల్ బిహారీ వాజ్ పాయ్ సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు.. అటల్ బిహారీ వాజ్ పాయ్ సమర్ధవంతంగా సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రిగా సేవలు అందించారని గుర్తు చేశారు.. ఆయన హయాంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.. ఆయన స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు.. నాయకులు శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బొగుడాల కృష్ణ.. ఆంజనేయులు వెంకటేశం ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం బూచనేల్లి మైనారిటీ హాస్టల్లో రేలింగ్ నుండి జారిపడి విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసానిచ్చారు. ప్రభుత్వం ద్వారా అందించాల్సిన సహాయసహకారాలు అందించాలని స్థానిక ఆర్డీవో కి ఫోన్ చేసి సూచించారు. బాధ్యత కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖండెం నరసింహులు, ఖాజమియ, ఇనాయత్, మోయిజ్, ఆయుబ్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాణిక్ రావు కు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ను బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, బిసి అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్,యువ నాయకులు అశోక్ రెడ్డి, జగదీష్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, బంజారా నాయకులు మోహన్ రాథోడ్ , బానోత్ భీమ్రా, రాథోడ్ భిమ్ రావ్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అతిషి అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 ( వెలుతురు):**
ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటిండచం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ మంత్రి చంద్రశేఖర్...

జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:
సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండలం కోల్లురు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ హాజరైన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీజిఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, మండలల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, మాజీ జడ్పీటిసి నరేష్ గారు, ఖాజా మీయ, మొయిజ్, ఇనాయత్, వేణు గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలి...

## నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవ్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే మాణిక్ రావు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సెంట్రల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థన లో స్థానిక శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజని పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్, యువ నాయకులు అశోక్ రెడ్డి, రాజ రమేష్ దీపక్, శశి, నాగన్న, సందీప్, జలీల్, అలి, నరేష్ రెడ్డి, సందీప్ నిఖిల్, నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, మోహన్ రాథోడ్, బానోత్ భీమ్ర ,రాథోడ్ భిమ్ రావ్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.





# సర్వ మతాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సమ ప్రాధాన్యం..

- ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి డిసెంబర్ 25 వెలుతురు:**
తెలంగాణాలో సర్వ మతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానమని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వివేకానంద కాలనీలోని ఏల్ శోదాయి ప్రార్థన మందిరంలో పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రేమ, శాంతి, ఆధ్యాత్మిక చింతనకు ఏసు క్రీస్తు ప్రతీక అన్నారు. ఏసు క్రీస్తు శాంతి దూత అందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు. ఎంతటి పాప కార్యాలు చేసిన వాటిని గ్రహించి పశ్చాతాపం చెందితే ఏసు క్రీస్తు క్షమిస్తాడని, అదే క్రైస్తవ విశ్వాసానికి కేంద్ర బిందువని అన్నారు. ప్రభువు మన మనుగడకు అవసరమైన నీతి సూత్రాలను సులభ శైలిలో బోధించాడని, ఏసు చేసిన అద్భుతాలు అసంఖ్యాకమని, ఏసు యొక్క బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో దోహదం చేస్తున్నాయని, ఏసు బోధించిన శాంతి సమానత్వం ప్రేమ ఆప్యాయత అనురాగాలు ఈ లోకం మనుగడకు ప్రపంచ మానవుల శ్రేయస్సుకు ఎంతో మేలు చేస్తున్నాయని అలాంటి మహోన్నతమైన ప్రభువైన ఏసు బాటలో మనందరం పయనించాలని సూచించారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవారింటి మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి నెల్లి, లంక రాజ్ కుమార్, ఆది రెడ్డి, ఆదినారాయణ, సతీష్ రెడ్డి, పల్లపు వేణు, బొంత రవి కుమార్, అప్పారావు, కృష్ణ మూర్తి, మోహన్, జాకిర్, క్రైస్తవ సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కూకట్ పల్లి బిజెపి కార్యాలయంలో అటల్ బీహార్ వాజ్పేయి జయంతి వేడుకలు..



**కూకట్ పల్లి డిసెంబర్ 25 వెలుతురు:**
భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి వేడుకలు బుధవారం కూకట్ పల్లిలోని బిజెపి కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ హాజరై కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ లతో కలసి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం కూకట్ పల్లీ ఏస్ కేర్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని, భారత మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి రోజున రక్తదానం చేసే వారిని అభినందించారు. "రక్తం అంటేనే ప్రాణం" ప్రాణదానం చేస్తున్న మీరు ఎంతో మందికి ఆదర్శంగా ఉంటూ ప్రాణ దాతలు అయ్యారని నాయకులను ఉద్దేశించి ఈటెల మాట్లాడారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ వంశీ రెడ్డిని నేతలు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల నిర్వహణ మేడ్చల్ జిల్లా కన్వీనర్ అర్జునపల్లి సూర్యారావు, ఆకుల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు పాల్గొని పాదచారులకు, కార్యకర్తలకు,వాజ్పేయి అభిమానులకు, తదితరులకు పండ్లను పంపిణీ చేశారు.

## ఘనంగా భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతిని నిర్వహించిన బీజేపీ శ్రేణులు

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు డిసెంబర్ 25:**
భారత మాజీ ప్రధాని,భారతరత్నమాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాజ్ పేయి దేశ ప్రధానిగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువచ్చినటువంటి మహనీయుడు అన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి పల్లెకు రోడ్లను వేయించారు. భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రదేశాల సరసన నిలబెట్టడం కోసం అను పరీక్షలను సైతం విజయవంతంగా నిర్వహించినటువంటి గొప్ప దార్శనికుడు అటల్ బిహారీ వాజ్ పేయి.తను చూపిన మార్గంలోనే నేటి భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారు. వాజ్ పేయి యొక్క శతజయంతిని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవ వేడుకలను సంవత్సర కాలం పాటు నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి,జిల్లా నాయకులు వంగరి రఘు,మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్,ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,మండల నాయకులు నర్రి నరసింహ,సీనియర్ నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి,వీరమల్ల జంగయ్య గౌడ్,గూడెల్లి బాలరాజు నెల్లికంటి శ్రీశైలం యాదవ్,గంజి అనిల్,జరుపుల వినోద్ కుమార్,నెల్లికంటి నరసింహ యాదవ్, భూత్ అధ్యక్షులు వంటల గణేష్ యాదవ్,గజం భద్రయ్య,సాయి,శివకుమార్, వాంకుడోత్ హాతీరామ్ నాయక్,సుర్వి గాలయ్య గౌడ్,రాజు నాయక్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం అటల్ బీహార్ వాజపేయి

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్..



**కూకట్ పల్లి డిసెంబర్ 25 వెలుతురు:**
నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బీహార్ వాజపేయి అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం వాజ్పేయి శతజయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రధాన కూడలిలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, రామరాజు లతో కలిసి వాజ్పేయి విగ్రహానికి పూలమాలవేసి అటల్ జి ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వార్థాని కన్నా సిద్ధాంతాలకే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన సిద్ధాంతపు పునాదిరాయి వాజ్పేయి అన్నారు. అతిపెద్ద హెూదా ఉన్న కూడా హుందాతనం ప్రవర్తనతో జాతికి గొప్ప సందేశాన్నిచ్చిన సందేశాత్మకుడు అన్నారు. రాజకీయాల కతీతంగా ఉంటూ ప్రతిపక్షాల మన్ననలు పొందిన మహనీయులు, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం అటల్ జి అన్నారు. దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం ఎంత దూరమైనా ఆలోచన చేసే గొప్ప దార్శనికుడు అటల్ బిహారీ వాజ్పేయి అని కొనియాడారు. రాజకీయ నాయకులు అటల్ జి ఆదర్శవంతమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, కమలాకర్ రెడ్డి, రాజు, రఘు, రమేష్, జ్యోతి, రమేష్, శ్రీనివాస్, శ్రీను, రాము, ఆంజనేయులు, కొంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి 80 వేలు విరాళం..



**కూకట్ పల్లి డిసెంబర్ 25 వెలుతురు:**
బాలానగర్ చెరబండ రాజు నగర్ లో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ఆంజనేయ భక్తులను ఆకర్షిస్తోంది. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను సంప్రదిస్తున్నారు. దాతలు ఒక్కరొక్కరుగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ధన, వస్తు రూపేన సహాయం చేస్తున్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హాజరై ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.80 వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డిని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, స్వాతి, పలమారి రాజు, విజయ్ కుమార్, రమేష్, వెంకట్ రెడ్డి, దర్శన్, శ్రవణ్ కుమార్, సుజాత, తులసి, సోని, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెం లో వాజపేయి శత జయంతి



**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 25:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం బూత్ నెం 28 అంకిరెడ్డి గూడెం గ్రామం లో బూత్ అధ్యక్షులు బత్తుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రత్న మాజీ ప్రధాన మంత్రి శ్రీ అటల్ బిహారి వాజపేయి శత జయంతి సందర్భంగా వాజపేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం స్వీట్స్ పంచడం జరిగింది. వాజపేయి ప్రధానికగా అనేక సేవలు అందించాడు.ప్రధాన మంత్రి సడక్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణ సౌకర్యలు కల్పించారు. సర్వశిక్షా అభియాన్ తో విద్య రంగంలో మార్పుకు శ్రీకారం చూట్టారు అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ , మండల ఉపాధ్యక్షులు పర్నె శ్రీనురెడ్డి, దండుగుల బొర్రయ్య, నార్సింగ్ మల్లేష్ గౌడ్, రాపోలు సాయిలు, సూర్వి రాములు, పల్చం అంజయ్య, ఇరుగడిండ్ల నర్సింహా, సుర్వి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బౌన్సర్లను పెట్టిందే రేవంత్‌రెడ్డి - రఘునందన్‌రావు

**మెదక్, డిసెంబర్ 25 ( వెలుతురు):**
బౌన్సర్ల దుకాణం పెట్టిందే రేవంత్ రెడ్డి అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ప్రయివేటు బౌన్సర్లను తీసుకువచ్చి నూకిపిచ్చే సంస్కృతి రాష్ట్రానికి తీసుకొచ్చిందే రేవంత్ రెడ్డి. పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు చుట్టూ బౌన్సర్లని పెట్టుకొని జనాలను పక్కకు నూకే కార్యక్రమం మొదలు పెట్టిందే రేవంత్ రెడ్డి. అల్లు అర్జున్ పంచాయితీలో బౌన్సర్లలను ఎందుకు తీసుకొస్తున్నారు? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌కు చిత్తశుద్ధి ఉంటే బౌన్సర్ల వ్యవస్థను మొత్తం రద్దు చేయమని చెప్పండి అని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి
## సొసైటీ చైర్మన్ కందుల హనుమంతు



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 25**

మండల కేంద్రంలో ముదిరాజ్ సంగం జనరల్ బాడీ. సమావేశంలో బుధవారం.ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కందుల హనుమంతు.మాట్లాడుతూ.ముదిరాజ్ సామాజిక వర్గానికి ఏమిచెందలేదు.ముదిరాజ్ పేదలకు ఈ. ప్రభుత్వం గుర్తించి.ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు.మా సామాజిక వర్గానికి ఏమి.చెందలేదు ఈ. ప్రభుత్వం గుర్తించి మా యొక్క అర్హులైన పేదలను ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని. ఎన్నికల్లో ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని.కోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి పిట్టల మచ్చ గిరి, డైరెక్టర్ కందుల శ్రీను, రేపాకరాజు బైరవైన వేణు పెద్దబోయిన మీనమ్మ, బచ్చ అంజమ్మ సభ్యులు భైరబోయిన రమేష్, జిను రాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 25 :**

సర్వ మతాల పండుగలకు సమాన ప్రాధాన్యత ఉంటుందని పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం పలు చర్చిలో క్రిస్మస్ సంబరాల్లో వారు పాల్గొని మాట్లాడారు అన్ని మతాల పండుగలను కలిసికట్టుగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని అన్నారు. క్రీస్తు ప్రేమ, కరుణ, శాంతి, సుగుణాలను బోధించారని ఆయన బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండగని తెలిపారు. అనంతరం పలు చర్చిలలో క్రిస్మస్ కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ వేములకొండ పద్మ, 35 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గద్దెల శిరీష చంద్రశేఖర్, సంజయ్, మధు దైద రవి కొండగడపల ప్రవీణ్ నామ క్రాంతి కుమార్, టోని తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకొని
## అతిపెద్ద పండుగ క్రిస్మస్



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 25**

ప్రపంచవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండగని సూర్యాపేట డిఎస్పి రవికుమార్ తెలిపారు. బుధవారం క్రిస్మస్ పురస్కరించుకొని కాసింపేట బేతెస్త చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు, చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అజ్ఞానం అంధకారం, అవివేకం, అనాలోచన ఇవన్నీ లోకంలో సంచరిస్తున్న సమయంలో, సమాజం అతలాకుతలం మవుతున్న సమయంలో దేవుడు మానవ శరీరధారియై ఈ లోకంలో సంచరించాడు అని తెలిపారు. క్రిస్మస్ సంబరం అనేది ఒక ప్రాంతం ఒక గ్రామం ఒక మండలం ఒక దేశానికి సంబంధించింది కాదని ప్రపంచవ్యాప్తంగా కుల మతాలకతీతంగా జరుపుకునే పండగ ఏదన్నా ఉన్నదంటే అది క్రిస్మస్ పండగ అని తెలిపారు. అలాంటి క్రీస్తు వేడుకల్లో మనం ఉండడం ఆనందదాయక అన్నారు. క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అని పాటలో చదువుకుంటామని, క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలం, క్రీస్తుపూర్వం అంటే క్రీస్తు పుట్టక మునుపని, ఇప్పుడు క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలంలో మనం ఉండడం ఆనందదాయకం గౌరవప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీమణి కవిత, బేటిష్ట మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబా, అనంతుల నాగరాజు తప్పెట్ల తిరుపతి మీసాల తీతు బుడిగ నాగరాజు ఆదిమాళ్ళ బాబు మామిడి వెంకన్న మామిడి కిరణ్ రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు
## వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు

**వెలుతురు న్యూస్ నూతనకల్ డిసెంబర్ 25:**



మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు గారి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి టపాసులు కాల్చి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్, ఆరాధ్య ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ వీర నాయక్, ఎర్రోజు కృష్ణ ,లింగాల వెంకన్న గౌడ్ ,కేశవ చారి, వెంకటేష్, మధు, శ్రీను, ఆరాధ్య ఫౌండేషన్ మద్దిరాల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సుమన్ నాయక్,రమేష్ నాయక్,జయరాం నాయక్, ధారాసింగ్, కట్టపోలోజు రవి చారి,కట్టపోలోజు వెంకట చారి,సదానంద చారి,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 100 జయంతి వేడుకలు

- **రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్లు పంపిణీ**

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 25**

మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజపేయి జయంతి సందర్భంగా రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య. జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య , బండ మధుకర్ రెడ్డి . మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య,సీనియర్ నాయకులు ధర్మరాజు ,వట్టి రమేష్, అజయ్, సురేష్, సైదులు నరేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# క్రీస్తు మార్గంలో పయనించాలి

## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్అధ్యక్షులు పంతంగి వీరాస్వామి గౌడ్

వెలుతురు న్యూస్ సూర్యాపేట, డిసెంబర్ 25

ప్రతి ఒక్కరు సమాజంలో శాంతి, ప్రేమ, కరుణ స్థాపన కు ప్రభువైన ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లో ఆ యూనియన్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్ నివాసం లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరై జలగం సత్యం గౌడ్ కు సాల్వతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్టింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడా రు. క్రీస్తు మార్గాన్ని అనుసరించేదుంకు ప్రపంచంలో ఎన్నో దేశాల్లో ప్రజలు క్రిస్మస్ వేడుకలు జరుపుతున్నారని వివరించారు. ప్రతి ఒక్కరు క్రీస్తు ను ఆదర్శం గా తీసుకొని ఆకలితో ఉన్నా పేదల ఆకలి తీర్చేలా ప్రేమ కరుణ తో సేవ కార్యక్రమాలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగల సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మాది



రెడ్డి గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు కడారి అంజయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ ఆకుల మారయ్య గౌడ్ ఐతగాని మల్లయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర సరస్వతి జలగం రజిని జలగం స్రవంతి జలగం రమేష్ జలగం కిరణ్ గుణగంటి శారద రాపర్తి జానయ్య దండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయం

- **అందరి ప్రార్ధనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలి..**
- **అన్నిమతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్ దే..**
- **పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ ఐక్యతను పెంచుకున్నం..**
- **మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..**
- **పేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.**
- **పలు చర్చిల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జగదీష్ రెడ్డి..**



వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 25

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి



ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసిఆర్ దే అన్నారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహేజీబ్ లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది బిక్షం, జీడి బిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్ ల పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి గారి శత జయంతి వేడుకలు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 25**

భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి శత జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం దురాజ్పల్లి లోని వివేకానంద వృద్ధాశ్రమంలో వాజ్పేయి గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా కార్యదర్శులు సలిగంటి శ్రీనివాస్, సంధ్యాల సైదులు, జిల్లా అధికార ప్రతినిధులు పలస మల్సూర్ గౌడ్, అయితగాని జానయ్య , మాజీ కౌన్సిలర్లు రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్, మండల అధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు, మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ సలీం



పాషా, జిల్లా నాయకులు ఎండి వాజిద్, బండ్లపల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు రాపోలు ఉపేందర్, దళిత మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి వలపట్ల మహేష్, పట్టణ నాయకులు శివరాత్రి రవి, షేక్ రఫీ, పొదిల రాములు, సిరిపంగి ప్రసాద్, పుట్టూరి జనార్దన్ రెడ్డి, మల్యాల రామారావు, పుట్టూరి శ్రీనివాస్ రెడ్డి, యాసాని లింగస్వామి, లింగంపల్లి సైదులు, అలిశెట్టి వెంకన్న, యువ మోర్చా పట్టణ నాయకులు రంగినేని రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అటల్ జీ.

● వాజపేయి 100వ జయంతి సందర్బంగా పారిశుద్ధ్య ద కార్మికులను సన్మానించి వారికి వస్త్రాలు పంపిణీ చేసిన బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి.



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 25:**
నైతిక విలువలకు కట్టుబడి దేశ భద్రతను, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్లడడమే కాకుండా స్వపక్షం, విపక్షాలకు ఆదర్శప్రాయుడు మన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ అటల్ బిహారి వాజపేయి గారని వారి 100వ జయంతి సంధర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. డిసెంబర్ 25, బుధవారం రోజున వాజపేయి గారి చిత్రపటానికి నివాళులు అర్పించడమే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ 40వ డివిజన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి పాంట్స్, షర్టులతో పాటు మహిళ కార్మికులకు చీరలు పంపిణి చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే వాజపేయి గారి 100వ జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలోని వార్డులు, గ్రామాలు, మండలాల పరిధిలో చెడు వ్యర్థాలను, వాసనలను భరిస్తూ తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను స్థానిక బీజేపీ కార్యకర్తలు, నాయకులు అన్ని రకాలుగా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు బేతి సుమలత, కట్ట సాయికృష్ణ, వావిలాల రోహిత్ రెడ్డి, ఉమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల రత్నాకర్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పాయ్ కి నివాళులర్పించిన కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్...



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 25:**
అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ భారతరత్న , మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారత రాజకీయాలలో ఒక నూతన శకానికి నాంది పలికిన గొప్ప రాజనీతిజ్ఞుడు , తన చివరి శ్వాస వరకు దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు, నిష్కలంకుడు , కర్మజీవి , అజాతశత్రువు , భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి డివిజన్ పక్షాన ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో గడప భాస్కర్, గాండ్ల నరేష్, కే రామన్న, బండారి రవీందర్, చుక్క రాజు, శ్రావణ్, భాస్కర్, చారి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుర్క యాంజల్ లో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ శత జయంతి వేడుకలు



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 25:**
భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి శత దినోత్సవం సందర్భంగా ఆయనకు తుర్కయంజాల్ మున్సిపల్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు పదాధికారులు శతాభివందనం వేడుకలు ఘనంగా నిర్వహించారు , అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు పండ్ల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు,ఈ కార్యక్రమం లో తుర్కయంజాల్ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు తుళ్ళ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ యంజల్ చౌరస్తాలో వాజ్పేయి శత జయంతి వేడుకలను నిర్వహించారు,ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు బచ్చుగల రమేష్, కోండ్రు పురుషోత్తం, కొత్త రామ్ రెడ్డి, తూళ్ళ వసంత, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, చందు వెంకటేష్ గౌడ్, కోరే రాజు, నరసింహారెడ్డి, అజయ్ గౌడ్, విశాల్ గౌడ్ సుధాకర్, డి హేమేందర్ గౌడ్, కే దాసు, శివ, వెంకటేష్, లక్ష్మీ, నాగరాజు మరియు నూతనంగా భారతీయ జనతా పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కోహెడ గ్రామస్థుడు బలదేవ్ రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు, నాయకులు, పదాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

● అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి

**హైదరాబాద్,డిసెంబర్25( వెలుతురు):**
అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డిఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేడ్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేసోకోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

# భారత మాజీ ప్రధాని దార్శనికుడు -అటల్ జీ

అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25, 1924న మధ్యప్రదేశ్లోని గ్వాలియర్లో జన్మించారు. ఆయన రాజకీయ శాస్త్రం , చట్టాలు చదువుకున్నారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (RSS)లో చేరారు. వాజపేయి 1924 – 2018 మధ్య భారతదేశానికి చెందిన ప్రఖ్యాత రాజకీయనేత, గొప్ప ప్రసంగకారుడు, కవిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారు , 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన మితవాది రాజకీయాలు చేశారు. చరిత్రాత్మక నిర్ణయాలు, అంతర్జాతీయ సంబంధాలపై దృష్టి సారించిన నాయకుడిగా గుర్తింపు పొందారు.

భారతదేశంలో కోర్టులలో ఎక్కువ పెండింగ్ కేసులు యాక్సిడెంట్ కేసులు ఉన్నాయని చెప్పాడు. దానికి ప్రధాన కారణం నాణ్యత లేని ఇరుకైన రోడ్లు అని గుర్తించి వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే దేశంలో ముఖ్యంగా నేషనల్ హైవే లు స్టార్ట్ చేసింది. అటల్ బిహారీ వాజపేయి ఒక దేశం, మరొక దేశం తో యుద్ధం చేసినప్పుడు అనేక మంది చనిపోతున్నారు. అంతమంది భారతదేశంలో ఆక్సిడెంట్లో చనిపోతున్నారు అని చెప్పేసి భారతదేశానికి నాణ్యమైన నేషనల్ హైవే లు అవసరం అని చెప్పేసి వాజపేయి దేశం అంతా జాతీయ రహదారుల నిర్మాణాలకు ప్రధాన్యతో ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలను ప్రధాన రహదారులతో కనెక్ట్ చేసి ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజన (PMGSY) అనే పథకం తో గ్రామీణ ప్రజల ఆర్థిక విజయానికి కారకుడైయ్యారు.లక్షలాది గ్రామాలు ఈ పథకంలో భాగంగా నాణ్యమైన రోడ్ల ద్వారా కనెక్ట్ పెరిగింది. సర్వ శిక్షా అభియాన్ ముఖ్యంగా దేశం లో గ్రామాలలో బాలికలు చదువుకోవాలి అని, విద్యా ప్రమాణాలను పెంచేందుకు సర్వ శిక్షా అభియాన్ ప్రారంభించారు.పోఖ్రాన్–II అణు పరీక్షలు 1998 భారతదేశం అణు శక్తిగా నిలబడి ప్రపంచానికి తన సామర్థ్యాన్ని చూపించాడు .ఎప్పటికి అయినా పాకిస్థాన్ తో ముప్పు ఉంటుంది. దేశ రక్షణ చాల ప్రధానమైన అంశం అని భారతదేశనికి రక్షణ కోసం అణు బాంబును తయారుచేపించారు.అటల్ బిహారీ వాజపేయి మరణానంతర గౌరవంగా 2015లో ప్రదానం చేశారు. ఆయన జన్మదినం డిసెంబర్ 25 ను కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం సుశాసన దినోత్సవం (Good Governance Day)గా జరుపుకుంటున్నాము .



జక్కలి రాజు యాదవ్
బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఓబీసీ మోర్చా తెలంగాణ

## సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి: టీయూటీఎఫ్

తుమ్మ లచ్చిరాం, అధ్యక్షులు
పి.రఘునందన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి.




సూర్యాపేట జిల్లా వెలుతురు డిసెంబర్ 25:
సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో కేజీబీవీ, ఎమ్మెఎస్, పీటీఐ, ఎల్డీఏ, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్లు, మోడల్ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమ్మె ఆ పాఠశాలల్లోకి ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించాలనే ఆలోచనను తక్షణమే విరమించు కోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మ లచ్చిరాం, పి.రఘునందన్ రెడ్డి లు ప్రభుత్వ అధికారులను కోరారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలనే తదితర డిమాండ్లతో రాష్ట్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది 15 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారితో చర్చించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్ లో గంజాయి ముఠా సభ్యులు అరెస్ట్

**వెలుతురు, యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ లో పోలీసులు గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పట్టుకున్నారు. చౌటుప్పల్ పోలీసుల కథనం ప్రకారం రాచకొండ ఎస్ ఓ టి, చౌటుప్పల్ పోలీసులు సంయుక్తం గా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకున్నారు.ముగ్గురు సభ్యులు కల్గిన వారు 14 కిలోల గంజాయి సుమారు 4 లక్షల రూపాయల విలువైన గంజాయి,3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు,గంజాయి ని ఏపీ నుంచి అక్రమంగా హైదరాబాద్ కు తరలిస్తున్న ముగ్గురు నిందితులను వలపన్ని పట్టుకున్నారు, ప్రసాద్ ,ప్రశాంత్. కృష్ణవేణి అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు, కాగా



చౌటుప్పల్ లో పోలీసులు సోదాలు నిర్వహించి వీరి వద్ద నుంచి గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు,

## పార్లమెంట్ సమీపంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 ( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ భవనం సమీపంలో కలకలం రేగింది. ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. లోకల్ పోలీసులు, రైల్వే పోలీసులు, స్థానికులు తక్షణమే స్పందించి మంటలను ఆర్పేశారు. అతడిని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఘటనకు పాల్పడిన వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బాగ్‌పట్ జిల్లాకు చెందిన జితేంద్రగా గుర్తించారు. పార్లమెంట్ సమీపంలోని రైల్వే భవన్ ఆవరణలో బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే జితేంద్ర ఎందుకు అక్కడికి వచ్చి ఆత్మహత్యాయత్నం చేశాడనే వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 ( వెలుతురు):**
ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నైనిటల్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది . ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. బస్సు 27 మంది ప్రయాణికులతో అల్మోరా నుంచి హల్ద్వానీకి వెళ్తోంది. భీమ్‌తల్ నగర సమీపంలోని రాగానే బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి 1,500 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 24 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 15 అంబులెన్స్‌లు ఘటనాస్థలికి చేరుకొన్నాయి. క్షతగాత్రులను రోప్‌ల సాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి

● ఎల్ బి నగర్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు శివ చరణ్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 25:**
తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఎల్ బి నగర్ కు చెందిన జక్కిడి శివ చరణ్ రెడ్డి ఎన్నికైనట్లుగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ బాన్ చీబ్ ప్రకటించారు, ఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో శివ చరణ్ రెడ్డి ని ఆయన అభినందించారు, ఈ సందర్భంగా ఆయన కు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఎన్నికైనట్లుగా ప్రకటించి శివ చరణ్ రెడ్డి కి నియామక పత్రాన్ని చిబ్ అందించారు, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏ ఐ సి సి నేత



కృష్ణ అలవరన్ తదితరులను శివ చరణ్ రెడ్డి కలిశారు, కాగా ఆయన ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు,

## ఘనంగా స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు



**బొల్లారం వెలుతురు డిసెంబర్ 25:**
బొల్లారం మున్సిపల్ పరిధిలో మాజీ ప్రధానమంత్రి,భారత రత్న అవార్డు పొందిన మహా నాయకుడు అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఈ మహానాయకుడి పుట్టినరోజును డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని గుర్తుచేశారు.ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని అన్నారు. ఆ మహానాయకుడి జయంతి సందర్భంగా మొక్కను నాటడం జరుగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నర్సిరెడ్డి, వీరారెడ్డి మైలారం, శివ రెడ్డి, వీరారెడ్డి మల్లబాద్, నర్సమ్మ, నవీత మల్లబాద్ , నవీత కానగడ్డ తదితరులు ఉన్నారు.

## భరతజాతి గర్వించదగ్గ నేత అటల్ బిహారీ వాజ్‌పేయి

● వాజ్‌పేయికి నివాళి అర్పించిన ఏపీ సీఎం

**అమరావతి, డిసెంబర్ 25 ( వెలుతురు):**
భరత జాతి గర్వించదగిన నేత భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు ఘననివాళులు అర్పించారు. ఢిల్లీలోని 'సదైవ్ అటల్' స్మారక చిహ్నం వద్ద మాజీ ప్రధానికి ఘటన నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్ర మంత్రులు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అటల్ బిహారీ వాజ్ పేయిని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. దేశానికి వాజ్ పేయి చేసిన సేవలు స్మరించుకున్నారు. గతంలో ఆయనతో దిగిన ఫొటోను షేర్ చేశారు. "భారతజాతి గర్వించదగిన నేత, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఘననివాళులు అర్పిస్తున్నా. దేశగతిని మార్చిన వాజ్ పేయి దూరదృష్టి కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడుతోంది. అన్ని రంగాల్లో వృద్ధి సాధిస్తూ సగర్వంగా తలెత్తుకు నిలబడుతోంది. 'నేషన్ ఫస్ట్' అని ఎప్పుడూ భావించే ఆయనతో కలిసి పనిచేసిన అనుభూతి నాకు చిరకాలం గుర్తుండిపోతుంది. దేశం గురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైనది. దానికి ఆధునికత, సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు, సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరు నేను ఎన్నటికీ మరచిపోలేను. రాజనీతిజ్ఞులు, ప్రాత:స్మరణీయులు భారతదేశ ముద్దుబిడ్డ అటల్ జీకి ఘన నివాళి అర్పిస్తున్నా" అంటూ ట్వీట్ చేశారు.

## ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలి : జగదీశ్‌రెడ్డి



**సూర్యాపేట, డిసెంబర్ 25 ( వెలుతురు):**
ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ పయనించి ప్రేమ, కరుణ ఇతరుల పట్ల చూపించాలని, అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది బిక్షం, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

● మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి


● పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 25 ( వెలుతురు):**
ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# వైసీపీకి దూరంగా కాపులు

**ఏలూరు, డిసెంబర్ 25 ( వెలుతురు):**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అధికారం దూరమయిన ఆరు నెలల్లోనే షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ప్రధానంగా ఒక సామాజికవర్గం ఆయనకు దూరంగా వెళ్లిపోతుంది. తాజాగా ఈరోజు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి, ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. మరో కీలక నేత గ్రంధి శ్రీనివాస్ కూడా రాజీనామాకు రెడీ అయిపోయారు. అసలు వైసీపీలో ఏం జరుగు?తుంది. ఎక్కడ లోపం ఉంది? ప్రధానంగా కాపు సామాజికవర్గం నేతలు ఫ్యాన్ పార్టీకి దూరమవుతున్నట్లే కనిపిస్తుంది. ఇక రాష్ట్రంలో భవిష్యత్ లేదని భావించిన కాపు సామాజికవర్గం నేతలు తమకు అధికారంలో ఉన్న ప్పుడు మంత్రి పదవులు కట్టబెట్టినా పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. వారు రాజీనామా చేయడానికి గల కారణాలు కొత్తవి కాకపోయినప్పటికీ ఒకే సామాజికవర్గం దూరం కావడం జగన్ ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటి వరకూ అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోయారు. వారిలో కాపు సామాజిక వర్గం నేతలే ఎక్కువగా ఉండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. తొలుత పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య పార్టీకిరాజీనామా చేశారు. తర్వాత అత్యంత నమ్మకమైన నేతగా ఉన్న జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయారు. ఈ ఇద్దరు నేరుగా జనసేనలో చేరారు. తర్వాత ఏలూరు నియోజకవర్గానికిచెందిన మాజీ మంత్రి ఆళ్ల నాని కూడా పార్టీకి ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాజాగా అవంతి శ్రీనివాస్ కూడా రాజీనామా చేశారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ కూడా రాజీనామా లేఖతో సిద్ధంగా ఉన్నారు. వీరంతా కాపు సామాజికవర్గం నేతలే. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన వారే. వీరిలో ఇద్దరికి మంత్రి పదవులు అప్పగించారు జగన్. ఆళ్ల నాని, అవంతి శ్రీనివాస్ లకు మంత్రి పదవులు తొలి విడతనే ఇచ్చారు. నిజానికి మరే పార్టీలో వీరికి మంత్రి పదవి దక్కుతుందన్న ఆశ కూడా లేని పరిస్థితుల్లో జగన్ కేబినెట్ లో చోటు కల్పించారు. కొన్నేళ్ల నుంచిరాజకీయాల్లో ఉన్నా లభించని మంత్రి పదవిని దక్కినా కనీసం ఆ ఆలోచన లేకుండా నేతలు పార్టీని వీడి వెళ్లి పోవడం ఒకరకంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటే మంత్రి పదవి ఇప్పుడు వేరే పార్టీలో చేరినా రాదని తెలిసినా రాజీనామాలు చేశారంటే బలమైన కారణాలు ఉంటాయని వేరే చెప్పాల్సిన పనిలేదు.ఆంధ్రప్రదేశ్ లో కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువ. జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేస్తే వైసీపీ నుంచి గెలవడం తమకు కష్టమని వారు భావిస్తున్నారు. తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లోనూ కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటంతో వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్ లేదని భావించారు. మరోసారి ఇక్కడి నుంచి గెలవలేమని కూడా వారు బలంగా నమ్ముతున్నారు. అందుకే తమకు మంత్రి పదవి ఇచ్చినా తమ రాజకీయాలు సుదీర్ఘకాలం కొనసాగాలంటే వైసీపీకి దూరంగా ఉంటేనే మంచిదన్న అభిప్రాయానికి వారు వచ్చినట్లు కనపడుతుంది. జనసేన + టీడీపీ ఓటు బ్యాంకుతో తమకు టిక్కెట్ దొరికితే మంచిభవిష్యత్ ఉంటుందని భావిస్తున్నారు.మరో వైపు వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుండటంతో కాపు సామాజికవర్గం నేతలు ఎక్కువగా కూటమి పార్టీ వైపు చూస్తున్నారు. అటు టీడీపీ కానీ, ఇటు జనసేనలో కానీ కొత్త నియోజకవర్గాల్లోనైనా తమ అదృష్టాన్ని పరీక్షించుకోదలచుకుం టున్నారు. అందుకేజగన్ కు ఝలక్ఇచ్చిమధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారుజగన్ వైఖరితో విసుగెత్తిన నేతలు పార్టీని వదిలివెళ్లిపోతున్నారన్న వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఓటమి పాలయినా నేతలతో కలవకుండా ఉండటం, ఏకపక్షనిర్ణయాలను తీసుకోవడం నచ్చక జెండాను పక్కన పడేసి వెళుతున్నారని చెబుతున్నారు. ఏ పార్టీ అధినేత అయినా స్థానికనాయకత్వం అభిప్రాయాలను తెలుసుకోవాలి. అంతే తప్పుతన అభిప్రా?యాలను బలవంతంగా రుద్దితే ఇదే పరిస్థితి ఎదురవుతుంది. దీంతో పాటు ఐదేళ్ల కాలంలో జగన్ పర్యటనలు,జగన్ పిలుపు నిచ్చే కార్యక్రమాలకు చేతి చమురు వదిలించుకోవడం మినహా ప్రయోజనం ఉండదని భావించిన నేతలు ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగున్నా,కనీసం లేనప్పుడైనానేల మీదకు చూస్తే, నేతలకు అందుబాటులోకి వస్తే ఒకింత నేతలకు ఇబ్బంది ఉండదు. కానీ తీరుమారకుంటే వీరే కాదు రానున్నకాలంలో మరింత మంది కూడా వైసీపీకి బై బైచెప్పే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రధానంగా కాపు సామాజికవర్గం నేతలు జగన్ పార్టీకి దూరమవుతారని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి



# 15 సీట్లు...30 మంది ఆశావహులు

**గుంటూరు, డిసెంబర్ 25 ( వెలుతురు):**
టీడీపీలో ఎమ్మెల్సీ ఆశావహులు జోష్ ఊపందుకుంది. వైసీపీలో ఇమడలేమంటూ ఇప్పటికే నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరో 8మంది ఎమ్మెల్సీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. వీళ్లు ఏ క్షణమైనా వైసీపీకి గుడ్‌బై చెప్పొచ్చు. ఈ జంపింగ్‌లు ఇప్పుడు టీడీపీ తమ్ముళ్లకు వరాలుగా కనిపిస్తున్నాయి. ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ సీట్లలో సెటిల్ అవ్వాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు మార్చిలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీ కాలం ముగియనుంది. మొత్తంగా 15 ఎమ్మెల్సీ స్థానాల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. జనసేన నుంచి పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించడంతో ఆ పార్టీ నుంచి నాగబాబు ఎమ్మెల్సీ బెర్తు ఖరారైపోయినట్టే.. ఇక తెలుగుదేశం నుంచి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అధినేత చంద్రబాబు కొందరు ముఖ్యనేతల్ని విడివిడిగా పిలిచి మాట్లాడుతుండటంతో.. ఎవరికి మండలిలో బెర్త్ కన్‌ఫామ్ అవుతుందనేది సస్పెన్స్‌గా మారింది.వైసీపీలో ఉండలేమంటూ పార్టీకి, ఎమ్మెల్సీ పదవులకు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. వీరిలో ముగ్గురు రాజీనామాలు చేసి దాదాపు 3 నెలలవుతోంది. మండలి ఛైర్మన్ వీటిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తమ రాజీనామాలు ఆమోదించాలంటూ ఛైర్మన్‌ను వ్యక్తిగతంగా కోరడంతో పాటు గత మండలి సమావేశాల్లో సైతం నిరసన తెలిపారు. వచ్చే సమావేశాల్లోపు రాజీనామాలపై ఛైర్మన్ నిర్ణయం తీసుకోకుంటే మరికొందరు వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీలు కలిసి మండలి ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం శాసనమండలిలో కూటమికి మెజార్టీ లేదు. వైసీపీ అసంతృప్తుల రాజీనామాలు, మార్చిలో ఏర్పడే ఖాళీలతో వైసీపీ బలాన్ని గణనీయంగా తగ్గించడం పక్కాగా కనిపిస్తోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ 2 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవ్వడంతో టీడీపీ ఇద్దరు అభ్యర్థుల్ని ప్రకటించింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు పేరాబత్తుల రాజశేఖర్.. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల అభ్యర్థిగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు.మిగిలిన ఖాళీల విషయానికొస్తే.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత ఉన్నా.. పొత్తుల సద్దుబాట్లతో సీట్లు కోల్పోయిన వారికి ఈసారి ప్రయారిటీ ఇవ్వనున్నారు. నామినేటెడ్ పదవులు, టీటీడీ పాలక మండలిలో చోటు దక్కని వారి జాబితాను కూడా పరిశీలిస్తున్నారు. పిఠాపురం టీడీపీ నేత వర్మ, మాజీ మంత్రులు జవహర్, దేవినేని ఉమ, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, నల్లపాటి రాము, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ వెంట ఉండి గట్టిగా పోరాడిన మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్ధన్, బుద్దా వెంకన్న, అంగర రామ్మోహన్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మూడు రాజధానుల బిల్లు శాసనమండలిలో ఆమోదం పొందకుండా క్లిష్ట సమయంలో వీరు గట్టిగా నిలబడ్డారు. దీంతో వీరి పేర్లను ఎమ్మెల్సీల ఖాళీల భర్తీకి పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.ఎమ్మెల్సీలుగా తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ మరికొంతమంది ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కీలకంగా ఉన్న సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు, పీతల సుజాత ఎమ్మెల్సీ రేసులోకి వచ్చారు. యువగళం పాదయాత్రలో క్రియాశీలకంగా పనిచేసిన మద్దిపట్ల సూర్యప్రకాశ్ సైతం ఈసారి అవకాశం దక్కుతుందనే ఆశతో ఉన్నారు. కలిశెట్టి అప్పలనాయుడు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మద్దిపట్ల సూర్యప్రకాశ్ పార్టీ కోసం కలిసి పని చేసిన జాబితాలో ఉన్నారు. వీళ్లే కాకుండా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, చంగల్ రాయుడు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, నాగుల్ మీరా, మోపిదేవి వెంకట రమణరావు, విష్ణువర్ధన్ రెడ్డి, మాంద్ర శివానందరెడ్డి, కలమట వెంకటరమణ ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంతా లిస్ట్ ఉంది. ఐతే హైకమాండ్ షార్ట్ లిస్ట్‌లో ఎవరి పేర్లు ఫైనల్ అవుతాయన్నది ఆసక్తికరంగా మారింది..మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామంటూ ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వంగవీటి రాధాను పిలిపించి మాట్లాడడంతో ఆయనకు కూడా ఎమ్మెల్సీ బెర్త్ ఖరారు అయినట్లు గాసిప్ మొదలైంది. ఇదిలా ఉండగా.. మరికొందరు నేతలతోనూ అధినేత ఫేస్ టు ఫేస్ సమావేశాలు నిర్వహించను న్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇన్నీ సమీకరణాలు మధ్య ఎవరెవరికి ఎమ్మెల్సీగా చాన్స్ వస్తుందో చూడాలి.

# పక్కా వ్యూహాలతో తమిళ బీజేపీ ప్లాన్

**చెన్నై, డిసెంబర్ 25 ( వెలుతురు):**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే పక్కా వ్యూహాలతో ముందుకు వెళుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో డీఎంకే, ఏడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా తృతీయ కూటమిగా బరిలో నిలిచిన బీజేపీ.. అనుకున్న ఫలితాలను రాబట్టలేక చతికిలబడింది.తమిళనాడులో కొన్ని దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలే అధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయి. అందులోనూ డీఎంకే, ఏడీఎంకే ఈ రెండు ప్రధాన పార్టీలుగా కూటమిలుగా ఏర్పడి దశాబ్దాలుగా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలను కాదని మిగిలిన పార్టీలు కొన్ని కూటమిగా ఏర్పాటై అధికారాన్ని పొందాలని చూసినా అది సాధ్యపడలేదు. తమిళనాడులో అన్నాడీఎంకే బిజెపి 'బి' టీమ్ గా ఉందనేది పెద్ద చర్చ.. 2016-2021 మధ్య ఎడిఎంకే అధికారంలో ఉన్న ఐదేళ్లు బిజెపికి పూర్తి మద్దతుగా నిలిచింది. తమిళనాడులో ద్రవిడ పార్టీలను కాదని జాతీయ పార్టీలను ఆదరించిన పరిస్థితి గత నాలుగు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేదు. ఐదేళ్లపాటు బీజేపీకి దగ్గరగా ఉందన్న కారణంగా ఏడిఎంకేకి పెద్ద నష్టమే జరిగింది.లోక్‌సభ ఎన్నికల్లో అన్నా టీఎంకేకి బిజెపి దూరంగా జరిగి తృతీయ కూటమి ఏర్పాటుచేసినా ఏమాత్రం ఫలితం తగ్గలేదు. ఇటీవల నటుడు విజయ్ సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత తమిళనాడులో రాజకీయ ముఖచిత్రం కొద్దికొద్దిగా మారుతోంది. విజయ్ పార్టీ విధానాలను ప్రకటించే క్రమంలో తమిళనాడులో ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలు మిత్రపక్షాలకు అధికార భాగస్వామి కల్పించలేదని తాము అధికారంలోకి వస్తే దాన్ని నెరవేరుస్తామని ప్రకటించడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. అటు ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న తిరుమావళవన్ సారధ్యంలోని విడుదలై చిరుత్తై కట్చి విజయ్ ప్రస్తావించిన అంశంపై ఆశగా ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే మరికొన్ని రాజకీయ పార్టీలు విజేయ్ తో కలిసి నడిస్తే ఒకవేళ అధికారంలోకి వస్తే తమకు కూడా అధికార భాగస్వామ్యం ఉంటుందన్న అభిప్రాయంలో ఉన్నాయి. ఇక్కడే బిజెపి తన వ్యూహానికి పదును పెట్టినట్టు తెలుస్తోంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేని ఓడించడమే లక్ష్యంగా పొత్తులు ఉంటాయని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కే. అన్నామలై ప్రకటించారు.ప్రస్తుతం డీఎంకేలో భాగస్వామిగా ఉన్న వీసీకే కార్యకర్తలు అధికారంలో తమ పార్టీ భాగస్వామ్యం కావాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. డీఎంకే ప్రభుత్వంలో వీసీకేకి కూడా ప్రతినిధ్యంకల్పించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అధికారంలో తమకు భాగస్వామ్యం కల్పించాలని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వయంగా కోరినా ఫలితం లేకపోయింది. డీఎంకే మాత్రం ఈ డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల వరకు డీఎంకే తీరును ఎండగడుతూ వచ్చిన వీసీకే కీలక నేత ఆదవ్ అర్జున.. ఆ పార్టీని వీడారు. ఆయన విజయ్‌కి సన్నిహితుడని.. త్వరలోనే ఆ పార్టీలో చేరుతారన్న ప్రచారం కూడా ఉంది. డీఎంకేలా కాకుండా అధికారంలో ఇతర పార్టీలకు భాగస్వామ్యం కల్పించే విషయంలో ఏడీఎంకే సానుకూలంగా ఉంది. అందుకే చిన్నాచితక పార్టీలు ఆ పార్టీ వైపు చూస్తున్నాయి.ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే గురించి విజయ్ పెద్దగా ఎక్కడా మాట్లాడలేదు. దీంతో విజయ్ ఈసారి ఏడీటీఎంకేతో పొత్తు పెట్టుకోవడం దాదాపు ఖాయం అయిందన్న సంకేతాలు కూడా ఉన్నాయి. అలాగే ఏడిఎంకే పార్టీకి దూరమైన దివంగత జయలలిత సన్నిహితురాలు శశికళ , శశికళ మేనల్లుడు దినకరన్, మరో బహిష్కృత నేత మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వం.. వీరందరిని మళ్లీ ఏడీటీఎంకు దగ్గర చేసేలా ప్రయత్నాలు ప్రచారం జరుగుతోంది. దీని వెనక బిజెపి ఉన్నట్టు తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటుడు విజయ్ పార్టీ.. ఏడీఎంకేతో పాటు ఆ పార్టీకి దూరమైన ఈ ముగ్గురు నేతలు కలిస్తే డిఎంకేని కచ్చితంగా ఢీకొట్టడం సాధ్యపడుతుందని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. ఈ దిశగా తెర వెనుక కమలనాథుల మంత్రాంగం నడుపుతున్నట్టు పొలిటికల్ సర్కిల్లో డిస్కషన్ జరుగుతోంది. బిజెపి నేరుగా డీఎంకేను ఢీకొట్టగలిగే పరిస్థితి లేనందున.. మూడో కూటమిగా వెళ్తే డీఎంకేకే మేలు జరుగుతుందని కమలనాథులు భావిస్తున్నారు. అందుకే డీఎంకేను కొట్టేందుకు బలమైన ప్రతిపక్ష కూటమికి సహకరించడం ద్వారా తాము అనుకున్నది సాధించొచ్చని కమలనాథులు భావిస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



**అమరావతి,డిసెంబర్ 25 ( వెలుతురు):**
భవానీ దీక్షల విరమణ చివరి రోజు కావడంతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భవానీ భక్తులు కృష్ణానది ఒడ్డున స్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్ని క్యూలైన్‌లల్లో ఆలయ అధికారులు భక్తులకు ఉచిత దర్శనం కల్పించారు. క్యూలో నిలుచున్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు.అమ్మవారి దర్శనం అనంతరం భవానీ ఘాట్, పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాల సమీపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద దీక్షాదారులు తలనీలాలు సమర్పించుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భవానీలు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు.భవానీ దీక్షాదారులు వయసుతో తారతమ్యం లేకుండా ఏడు కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేశారు. భవానీలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఆలయ ఈవో రామారావుతో పాటు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, సంబంధిత శాఖల అధికారులు సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి భక్తుల రద్దీ, దర్శనాలు, ఇతర సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 21న ప్రారంభమైన దీక్షల విరమణ బుధవారంనాటితో ముగుస్తుంది.

## కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుంది : అతిషి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 ( వెలుతురు):**



కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుందని, పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. బుధవారం వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు : కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 25 ( వెలుతురు):**



ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేడ్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేడ్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేడ్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేడ్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేడ్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అదుపు తప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు దుర్మరణం

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25 ( వెలుతురు):**




యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# సామాన్యుడి నుంచి అసామాన్య దర్శకుడిగా ఎదుగుదల

### చిత్రసీమలో బెనగ్‌లది ప్రత్యేక పేజీ



**హైదరాబాద్,డిసెంబర్25 వెలుతురు:**
బెనగ్ తెలుగు వాడన్న సంగతి చాలాయందికి తెలియదు. ఆయన ఓ బెంగాలీ దర్శకుడని అంతా నమ్ముతున్నారు. నిజానికి ఆయన పుట్టింది హైదరాబాద్‌లోనే . అయితే తన సినిమాల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం మనకు గర్వకారణం. ఎన్నో ఉదాత్త సినిమాలు నిర్మించిన శ్యామ్ తన చరిత్రను చిత్రసీమలో లిఖించుకున్నారు. ఆయన సినిమాల్లో హంగులు ఆర్భాటాలు, భారీ తారాగణాలు, భారీ సెట్లు కనిపించవు. బలమైన కథలు మాత్రమే కనిపిస్తాయి. ఆయన సినిమాల్లోని మహిళా పాత్రలు శక్తిమంతంగా ఉంటాయి. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత ఆయన నమ్మిన జీవిత సూత్రాలు. అందుకు తగ్గట్టుగానే ఆయన సినిమాలు రూపొందాయి. తెలంగాణ ఆత్మను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు ఆయన. రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల జోలికి పోకుండా సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలను చర్చిస్తూ శ్యామ్ తీసిన చిత్రాలు ఓ వర్గం ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన రూపొందించిన 'అంకుర్', 'నిషాంత్', 'సుస్మన్', 'మండి', 'వెల్ డన్ అబ్బా' చిత్రాల నేపథ్యం తెలంగాణ కావడం విశేషం. పేరున్న నటీనటుల జోలికి పోకుండా కొత్త తారలకు అవకాశాలు ఇస్తూ సినిమాలు రూపొందించారు శ్యామ్ బెనగల్. స్మితా పాటిల్, షబానా అజ్మీ, నసీరుద్దిన్ షా, ఓం పురి వంటి తారలు శ్యామ్ బెనగల్ చిత్రాలతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అవార్డులు పొందారు. సినిమా టికెట్లు మూస ధోరణికి భిన్నంగా అడుగులేసిన దర్శకుడు తాను నమ్మిన యథార్థ, వ్యథార్థ కథల్ని రాజీ పడకుండా తెరపైకి తీసుకొచ్చిన ఘటికుడు... శ్యామ్ బెనెగల్. తన కథల్లోని పాత్రలకి తగ్గ నటులు దొరకడానికి ఒకొక్కసారి నెలలు పడతాయి.. తాను అనుకున్నట్టుగా సినిమాని తెరపైకి తీసుకొచ్చే క్రమంలో ఏళ్లు గడిచిపోతుంటాయి... అయినా సరే వెనక్కి తగ్గకుండా తన ఊహల్లోని సినిమాని అచ్చంగా తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు... శ్యామ్ బెనెగల్. హైదరాబాద్ తిరుమలగిరిలోని తన ఇంటి దగ్గరి గారిసన్ థియేటర్... అక్కడ వారానికి మూడు చొప్పున చూసిన పలు భాషల సినిమాలు... ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫరైన తన తండ్రి కెమెరాతో చేసిన ప్రయోగాలే ఆయనకి దర్శకత్వంలో తొలి గురువు స్కూల్‌కి వెళ్లినా సినిమానే... కళాశాలలోనూ సినిమా ఊసులే... ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం.ఎ పూర్తి చేశాక ఆయన తన కలల కోసం ముంబయి పయనమయ్యారు... చదువుకునే వయసులోనే కెమెరాతో ప్రయోగాలు చేయడం మొదలుపెట్టిన ఆయన వారానికి మూడు సినిమాలు చూస్తూ దర్శకత్వం కలలు కన్నారు. ఆ అభిరుచితోనే కళాశాలలో స్నేహితులతో కలిసి ఫిలిం సొసైటీని స్థాపించారు. ఎంఏ పూర్తి చేశాక తన బంధువైన గురుదత్ స్ఫూర్తితో దర్శకుడు కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముంబయి వెళ్లారు. వాణిజ్య ప్రకటనలు రూపొందిస్తూనే... అంధకారంలో అలమటిస్తున్న అభాగ్య బాల కార్మికుల దైన్యస్థితి నేపథ్యంలో 'ఏ చైల్డ్ ఆఫ్ ది స్ట్రీట్' డాక్యుమెంటరీని రూపొందించారు. తన కెరీర్‌కి అదొక మలుపు. ఆ తర్వాత తన అసలైన గమ్యాన్ని అందుకోవాలని 'అంకుర్' స్క్రిప్ట్ తయారు చేసుకున్నారు. ఈ కథని సగటు సినిమాల్లా చెప్పాలనుకుంటే దర్శకుడిగా శ్యామ్ బెనెగల్ కల ఎప్పుడో నెరవేరేది. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించిన ఆయన పడికట్టు సూత్రాలకి భిన్నంగా అడుగులేశారు. తాను పుట్టి పెరిగిన వాతావరణం, నిజాం కాలం నాటి పల్లె పట్టు జనజీవితం నేపథ్యంగా, దక్కనీ ఉర్దూ సంభాషణలతో వాస్తవాన్ని ప్రతిబింబించేలా 'అంకుర్'ని రూపొందించారు. 1974లో 'అంకుర్' విడుదలైంది. కొత్తతరం సినిమాగా ప్రేక్షకులకు చేరువైంది. ఆర్థిక విజయంతోపాటు, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాల్ని కైవసం చేసుకొంది. తన ఊహల్లోని పాత్రలకు అచ్చంగా సరిపడే నటీనటుల్ని ఎంపిక చేయడంలో రాజీపడని దర్శకుడు శ్యామ్ బెనెగల్. నసీరుద్దీన్ షా, సాధు మెహర్, ఓంపురి, అమ్రిష్ పురి, అనంత్‌నాగ్, గిరీశ్ కర్నాడ్, షబానా అజ్మీ, స్మితాపాటిల్, ప్రియా తెందూల్కర్, వాణిశ్రీ (అనుగ్రహం), పల్లవిజోషి, సులభాదేశ్ పాండే తదితర నటులు శ్యామ్ బెనెగల్ ఊహల్లోని పాత్రల్లో ఒదిగిపోయారు. ఆయన తొలినాటి చిత్రాల్లో ఒక కొత్తదనాన్నీ, వైవిధ్యాన్ని, విభిన్నమైన కథాగమనాన్నీ చూపించడంలో నటీనటుల ఎంపిక ఎంతో దోహదం చేసింది. 'అంకుర్'లో కీలకమైన లక్ష్మి పాత్ర కోసం శ్యామ్ ఎందరినో పరిశీలించారు. ఎవరూ నచ్చలేదు. కారణం పాత్రలో ఒదిగే రూపురేఖలతో పాటు సంభాషణలు దక్కనీ ఉర్దూను మాట్లాడగలిగే నటి లభించకపోవడమే! ఆ సమయంలో ప్రముఖ కవి కైఫీ అజ్మీ కుమార్తె షబానా అజ్మీ పేరును ఎవరో సూచించారు. అలా ఆమెని ఎంపిక చేసుకుని పలు చిత్రాల్లో అవకాశాలు ఇచ్చారు. 'నిశాంత్'లోని రుక్మిణి పాత్రకోసం దూరదర్శన్లో మరాఠీ వార్తలు చదివే స్మితా పాటిల్‌ని ఎంపిక చేసి ఆమెని ఒప్పించారు. స్మితాపాటిల్ సినిమా జీవితానికి బాటలు వేశారు. హోమీబాబా ఫెలోషిప్ ద్వారా బ్రిటన్, జపాన్, అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించి చిత్ర నిర్మాణంలో సాంకేతిక నైపుణ్యాన్ని, మెళకువల్ని ఆకళింపు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ సినీ రంగ పోకడల్ని అర్థం చేసుకోవడమే కాక.. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించారు. చదువుకునే రోజుల్లో సత్యజిత్ రే సినిమాలు నింపిన ప్రగతి శీల భావనలు.. తెలంగాణ పోరాట కాలంలో విద్యార్థి ఉద్యమాలతో అలవడిన అభ్యుదయ భావాలు ఆయనపై బలంగా ప్రభావం చూపించాయి.ఆయన తీసిన ప్రతి సినిమాదీ ఓ ప్రత్యేకతే.శ్యామ్ పూర్తి పేరు బెనగళ్ల శ్యామసుందర్‌రావు. ఆయన తండ్రి శ్రీధర్ బెనగల్ కర్నాటకకు చెందిన వారు. కొంకణి మాట్లాడే చిత్రాపూర్ సారస్వత బ్రాహణ కుటుంబం వారిది. సికిందరాబాద్ తిరుమలగిరిలో ఒక స్టూడియో కూడా ఉంది. ఓల్డ్ ఆల్వాల్‌లో ఉన్న ఇంట్లో కొన్ని రోజులు గడిపారు శ్యామ్. ప్రస్తుతం ఆ ఇల్లు శిధిలావస్థలో ఉంది. శ్యామ్ సోదరుడి కుమారుడు శ్రీధర్ ఇప్పుడు ఆల్వాల్‌లోనే ఉంటున్నారు. శ్యామ్ బెనెగల్ అల్వాల్ నుంచి రోజూ సైకిల్ మీద బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాలకు వెళ్లేవారు. అలా సైకిల్ తొక్కడం లో అనుభవాన్ని సంపాదించిన ఆయన సైకిల్ పోటీల్లోనూ ఛాంపియన్‌గా నిలిచారు.




# ఆ ఒక్క సంఘటనతోనే వెళ్లిపోతారా?

- **టాలీవుడ్ తరలిపోతుందంటూ.. బ్లాక్‌మెయిల్ ప్రచారాలు**

**హైదరాబాద్,డిసెంబర్25 వెలుతురు:**
పుష్ప–2 విడుదల, సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు టాలీవుడ్‌ను వణికిస్తోంది. దీంతోకొందరు టాలీవుడ్ ఆంధ్రప్రదేశ్ కు తరలి వెళ్లిపోతుందని గత వారం రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇదంతా ఓ పథకం ప్రకారం బ్లాక్‌మెయిల్చేసే ప్రచారంగా చూడాలి.తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో పాతుకుపోయింది . మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. ఇండస్ట్రీ అంటే ఒక్క షూటింగ్ కాదు. ఆ షూటింగ్ కథకు అవసరంగా ఎక్కడైనా జరుగుతుంది. ఏపీలో జరుగుతుంది.. అమెరికాలో కూడా జరుగుతుందని చెబుతున్నారు. ఇంకెక్కడైనా ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందవచ్చు కానీ ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడుతుందని ఎవరూ అనుకోలేరు. ఏపీలో సినీ ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే ఎన్నో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాల్సి ఉంది. అది ప్రభుత్వం చేతుల్లో లేదు. అవకాశాల్ని బట్టి డెవలప్ కావాలి. అంటే.. ఇండస్ట్రీ హైదరాబాద్ నుంచి కదిలే అవకాశం లేదు.కానీ ఏపీలో అభివృద్ధి చెందవచ్చు. ఆ అభివృద్ధి హైదరాబాద్ లో సినీ ఇండస్ట్రీపై ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నారు. ఒకప్పుడు అరవై రోజుల్లో సినిమా తీసేసేవారు. ఎక్కువగా స్టూడియోల్లో షూటింగులు జరిగిపోయేవి . రాను రాను సినిమాల తీరు మారిపోయింది. ఇప్పుడు స్టూడియోల్లోనూ దాదాపుగా అన్ని సినిమాలుక ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఔట్ డోర్ షూటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ప్రి ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం హైదరాబాద్ నుంచే సాగుతుంది. ఇండస్ట్రీ ఓ విలక్షణమైనది . సినిమా రంగానికి చెందిన వారు ఒకరిద్దరికి సమస్యలు వచ్చినప్పుడు ఇలా వ్యాఖ్యానించడం కామనేనని కానీ..ఒక్కరు కూడా కదలరని అంటున్నారు. దీనికి సాక్ష్యం ప్రముఖ నిర్మాత నాగవంశీ వ్యాఖ్యలే. తాను ఏపీకి వెళ్లి ఏం చేస్తానని నిర్మొహమాటంగా ఆయన ప్రకటించేశారు. సినీ పరిశ్రమను ఏపీలో విస్తరించడానికి తన వంతు సహకారం అందిస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాజాగా జరుగుతున్న పరిణామాలతో సినిమా ఇండస్ట్రీకి ఏపీ స్వాగతం పలుకుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతకు ముందు నుంచే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇండస్ట్రీ ఏపీకి వెళ్లిపోవాలని సలహాలివ్వడం ప్రారంభించారు. ఈ పరిణామాలతో ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అన్న ప్రచారం ఊపందుకుంది. ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అనే ప్రచారంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కూడా తీవ్రంగానే స్పందించారు. తమకు సినీ పరిశ్రమపై ఎందుకు కోపం ఉంటుందని ప్రశ్నించారు. అర్జున్ విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని .. సినిమా రంగానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెబుతున్నారు. ఏపీకి సినీ పరిశ్రమ అని ప్రచారం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆలా మాట్లాడుతున్న వారిపై ఘాటు విమర్శలు చేశారు. మరో వైపు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. ఇండస్ట్రీ ఎక్కడికి పోదని స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా క్రిస్మస్ శోభ

- **పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత**
- **ఒక్కోదేశంలో ఒక్కోలా పండగ నిర్వహణ**




**విజయవాడ,డిసెంబర్25 వెలుతురు:**
క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగలకన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు. ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. ఐర్లాండ్‌లో పిల్లలు క్రిస్మస్‌ను వేరే తీరులో జరుపుకుంటారు. ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు తమ పడక గది కిటికీ పక్కన షూ పెట్టి నిద్రపోతారు. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకుముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని 'ఉలే లాడ్స్' అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మలతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న 'లా బెఫానా', 'క్రిస్మస్ విచ్' రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్సతో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, చా÷–లకెట్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీసు రకరకాలుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ.రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మ స్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు. ట్రీ చుట్టూ రంగు రంగుల లైట్లు అమర్చి వెలుగులతో మెరిసిపోయేలా తయారు చేస్తారు. జపాన్‌లో అయితే క్రిస్మస్‌కు హాలిడే కూడా ఉండదు. అయినా.. అక్కడివాళ్లందరు ఈ పండుగను ఎంతో సరదాగా జరుపుకుంటారు. వీళ్లు క్రిస్మ స్ ట్రీకి అలంకరణగా ఓరిగామి బర్డ్స్ ని వాడతారు. ఈ బర్డ్స్ ని పేపర్‌తో తయారుచేస్తారు. బుల్లి పిట్టల్లాగా ఉండే ఈ బర్డ్స్ ని ఇంట్లోనే తయారు చేస్కోవచ్చు. ఉక్రెయిన్‌లో క్రిస్మస్ వేడుకల్లో అలంకరణ జోష్ బాగా ఉంటుంది. అవి అమెరికాలో జరుపుకునే హాలోవీన్ అలంకరణకు దగ్గరగా ఉంటాయి. అంతేకాదు. క్రిస్మస్ ట్రీలను సాలెగూళ్లతో ఎంతో అందంగా అలంకరిస్తారు. ఇవి మిగతా క్రిస్మస్ ట్రీస్ కన్నా చాలా భిన్నంగా ఉంటాయి. సాలెగూళ్లతో అలంకరించే సంప్రదాయానికి అక్కడి జానపద కథ కారణమని చెబుతారు.

# మా అధ్యక్షుడు కీలక నిర్ణయం

## సభ్యులకు కీలక సూచనలు చేసిన మంచు విష్ణు

హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లు అర్జున్ అంశాలు ఇప్పుడు సినీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటనల తర్వాత సినిమా వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ నేపథ్యంలో తెలంగాణలో సినీ పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యులకు అధ్యక్షుడు మంచు విష్ణు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎదిగిందని మా అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్నిహిత్య సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు. గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎంతో ఎగిందని చెప్పారు. హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమ స్థిరపడటానికి అప్పటి సీఎం చెన్నారెడ్డి అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఈ విధంగా, ప్రతి ప్రభుత్వంతో మన పరిశ్రమకు ఎల్లప్పుడూ



సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించవద్దని మా సభ్యులను మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద అంశాల్లో పక్షాలు తీసుకోవద్దని సూచించారు. కొన్ని సమస్యలు వ్యక్తిగతమైనవని, మరికొన్ని విషాదకరమైనవని చెప్పారు. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, సంబంధిత వ్యక్తులకు మరింత నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో మనకు సహనం, సానుభూతి, ఐకమత్యం అవసరమని అన్నారు. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఓ పెద్ద కుటుంబమనే సంగతి గుర్తుంచుకుందామన్నారు. ఏ సమస్యలు వచ్చినా, మనమంతా కలిసి ఎదుర్కొందామని చెప్పారు.

## సూర్య-44తో ఇక ప్రేక్షకులకు గూస్‌బంప్స్

స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం సూర్య 44. ఈ చిత్రానికి రెట్రో టైటిల్‌ను ఫిక్స్ చేశారు. మేకర్స్ ముందుగా ప్రకటించినట్లుగా రెట్రో టైటిల్ టీజర్‌ను లాంచ్ చేశారు. హీరోహీరోయిన్లు ఇద్దరూ ఓ ఆలయం మెట్లపై కూర్చుని ఉండగా.. సూర్యకు తాయిత్తు కడుతోంది పూజాహెగ్డే. ఇది (తాయిత్తు)నా కోపాన్ని కంట్రోల్ చేస్తే.. నా తండ్రితో కలిసి పనిచేయడం ఆపేస్తా.. హింస, రౌడీయిజం లాంటి వాటిని ఈ క్షణం నుంచి వదిలిపెడతానంటున్నాడు సూర్య. ఇంతకీ సూర్య ఎమోషన్స్‌ను ఆ తాయిత్తు కంట్రోల్ చేస్తుందా.. ?అనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన టీజర్ సూర్యను పూర్తిగా మాస్ అవతార్‌లో చూపించబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మిస్తున్న ఈ మూవీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




## క్రిస్మస్ తాతా వేషంలో నితిన్




టాలీవుడ్ యాక్టర్ నితిన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం రాబిన్‌హుడ్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా నేడే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. పలు కారణాల విడుదల వాయిదా పడ్డది. అయితే మూవీ లవర్స్‌లో జోష్ నింపేందుకు రాబిన్ హుడ్ లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. క్రిస్మస్ తాతగా మారిపోయి గిఫ్టులు పంచుతున్నాడు నితిన్. శాంటా లుక్‌లో ఉన్న నితిన్ ఓ చిన్నారికి క్రిస్మస్ కానుకను అందిస్తున్నాడు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అనివార్య కారణాల వల్ల రాబిన్ హుడ్ డిసెంబర్ 25న విడుదల కావడం లేదు. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు వార్తలు వస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేంద్రప్రసాద్ ఏజెంట్ జాన్ స్నో పాత్రలో కనిపించబోతున్నారు. రాబిన్ హుడ్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తుండగా, జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన గ్లింప్స్ వీడియోలో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ నితిన్ చెబుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

## సంధ్య థియేటర్‌పై తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు

సంధ్య థియేటర్ ఘటనపై తప్పుడు పోస్టులు పెట్టొద్దని పోలీసులు హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు పోస్టులు పెడితే.. కఠిన చర్యలు తప్పవన్నారు. తొక్కిసలాట ఘటనపై సోషల్ మీడియాలో ఎవరైనా తప్పుడు సమాచారం.. ప్రజలను అపోహలకు గురి చేసేలా వీడియోలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగిందని.. కొందరు తప్పుడు వీడియోలు పోస్టు చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ క్రమంలో తెలిసిన నిజాలను వీడియో రూపంలో పోలీసు శాఖ ఇప్పటికే ప్రజల ముందు ఉంచిందని.. అయినా కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేలా.. అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగినట్లుగా క్రియేట్ చేసిన కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా పోస్టులు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఇలాంటి ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖను బద్నాం చేసేలా తప్పుడు ప్రచారం చేస్తే సీరియస్‌గా పరిగణిస్తామని.. ఓ అమాయకురాలు మరణం, ఓ పిల్లవాడి ప్రాణానికి ప్రమాదం సంభవించిన ఈ కేసులో పోలీసు శాఖ ఎంతో నిబద్ధతతో విచారణ జరుగుతుందని చెప్పారు. దాన్ని ప్రశ్నించేలా అసత్య ప్రచారాలు, అభూత కల్పనలతో సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏ పౌరుడి దగ్గరైనా ఆధారాలు, అదనపు సమాచారం ఉంటే పోలీసు శాఖకు అందించవచ్చని.. కానీ, సొంత వ్యాఖ్యానాలు చేయవద్దని పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని హైదరాబాద్ సిటీ పోలీసులు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.






## క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు : త్రిష

'క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు' అంటూ ప్రముఖ నటి త్రిష పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. అసలు విషయం ఏంటంటే.. త్రిష పెంపుడు శునకం జోరో బుధవారం తెల్లవారుజామున మరణించింది. గత 12 (2012 నుంచి) ఏళ్లుగా ఆ శునకం త్రిష వద్దే ఉంటోంది. దానికి జోరో అని ముద్దుగా పేరు పెట్టింది. దాన్ని కన్నబిడ్డలా చూసుకుంటోంది. దురదృష్టవశాత్తూ ఆ శునకం ఇవాళ తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయింది. ఈ విచారకరమైన వార్తను త్రిష ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకుంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'క్రిస్మస్ రోజు వేకువజామున నా కుమారుడు జోరో మరణించాడు. నా గురించి తెలిసిన వారికి తెలుసు జోరో లేకపోతే నా లైఫ్ శూన్యంతో సమానం అని. నేను, నా ఫ్యామిలీ ఇప్పుడు చాలా బాధలో ఉన్నాము. ఈ షాక్ నుంచి కోలుకోవడానికి నాకు కొంత సమయం పడుతుంది. సినిమాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నా. కొన్ని రోజుల వరకూ అందుబాటులో ఉండను' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఈ మేరకు జోరో ఫొటోలను కూడా పంచుకుంది. ప్రస్తుతం త్రిష పోస్ట్ వైరల్ అవుతోంది.

## ఇలా చేస్తే ఎలా కీర్తి

## కీర్తి ఆఫర్‌కు అభిమానికి ఫిదా..

కీర్తి సురేష్-వరుణ్ ధావన్ జంటగా నటించిన 'బేబీ జాన్' చిత్రం బుధవారం (డిసెంబర్ 25) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సౌత్‌లో స్టార్ హీరోయిన్ హోదా తెచ్చుకున్న కీర్తి సురేష్ చేసిన తొలి బాలీవుడ్ చిత్రం ఇదే కావడం విశేషం. దీంతో కీర్తి సురేష్ ఫ్యాన్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఈ సినిమా కోసం ఎదురుచూశారు. అందులోనూ ఇప్పటికీ ఈ సినిమాలోని 'నైన్ మాటక్క' సాంగ్ బాగా వైరల్ అయింది. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఈ పాటే కనిపిస్తుంది. ఈ చిత్రం ప్రమోషన్స్ కోసం వరుణ్ ధావన్‌తో కలిసి కీర్తి సురేష్ ముంబై మొత్తం చుట్టేసింది. పలు టీవీ షోలకి కూడా వెళ్లింది. ఇటీవల ఫేమస్ కపిల్ శర్మ షోలో కూడా కీర్తి సురేష్ సందడి చేసింది. ఆ షోకి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కీర్తి సురేష్‌తో మాట్లాడేందుకు ఓ ఫ్యాన్ స్టేజ్ మీదకి వచ్చాడు. అతని హెయిర్ చూసి ఏది ఇలా చెయ్ అంటూ రజినీ కాంత్ స్టయిల్లో జుట్టు ఎగరేసింది కీర్తి. సేమ్ అలానే ఆ ఫ్యాన్ కూడా చేశాడు. దీంతో ఎంత స్టయిల్‌గా ఉంది అంటూ కీర్తి అనగానే ఆ అభిమాని తెగ సిగ్గుపడిపోయాడు. చూడు చూడు ఎంత సిగ్గుపడుతున్నాడో అంటూ మరో హీరోయిన్ వామికా గబ్బి అంది. దీనికి మరి ఫ్యాన్ కదా ఆ మాత్రం ఉంటుంది అంటూ ఆ అభిమాని అన్నాడు. ఇంతలో సరే అంత దూరంగా నిల్చున్నావ్ దగ్గరికి రా అంటూ కీర్తి పిలిచింది. ఇదంతా చూసి వెంటనే కపిల్ లేచి.. ఆ ఫ్యాన్ హార్ట్‌పైన చేయిపెట్టి ఎంత ఫాస్ట్‌గా కొట్టుకుంటుందో అన్నాడు. దీంతో కీర్తి సురేష్ స్వయంగా వచ్చి తన అభిమాని గుండెపై చేయి పెట్టి దిల్ దడఖ్‌నా అంటూ క్యూట్‌గా అంది. ఇది చాలా.. ఇంకేమన్నా చెప్పాలా అని కీర్తి సురేష్ అనగానే వద్దువద్దు ఈ మూమెంట్‌లోనే అతనికి నాలుగేళ్లు గడిచిపోతాయ్ అంటూ కపిల్ సరదాగా అన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు బేబీ జాన్ సినిమాకి పాజిటివ్ రివ్యూలు వస్తున్నాయి. వరుణ్ ధావన్ యాక్షన్, కీర్తి సురేష్ యాక్టింగ్, వామికా గబ్బి అందం అదిరిపోయాయ్ అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ముఖ్యంగా సల్మాన్ ఖాన్ కేమియో కూడా చాలా బావుందంటూ టాక్ వస్తుంది. మొత్తానికి కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ సినిమాతోనే మంచి హిట్టు అందుకుందన్నమాట.



## మెదక్ చర్చిలో శతాబ్ది ఉత్సవాలు



హైదరాబాద్, డిసెంబర్ 25 ( వెలుతురు):

మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ దైవ వాక్యాన్ని అందించారు. వందేండ్ల మహా దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవం జరుపుకుంటున్నందుకు అందరం ధన్యులమని తెలిపారు. దివ్యమైన ఈ మహా దేవాలయంలో 1924 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు జరిగాయని చెప్పారు. తాజాగా వందేండ్ల వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అందరం భాగస్వాములు అయినందుకు ధన్యులమని అన్నారు. ఆసియా ఖండంలోని అతి పెద్దదైన రెండో చారిత్రాత్మక దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ తెలిపారు. మన జీవితంలో ఇది ఒక ఒక మైలు రాయి అని పేర్కొన్నారు. జ్ఞానులు ఏసుక్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. లోక రక్షకుడిగా నన్ను రక్షించడానికి ఏసు వచ్చాడు.. సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని అన్నారు. 'బెత్లెహెంలో దావీదు వంశంలో ఏసు జన్మించాడు. ఏసును కలిగిన బిడ్డలు నిస్వార్థంగా ఆలోచించాలి. స్వార్థ లోకంలో ప్రతిది నాది అనే ఆలోచనతో ఉంటున్నారు. ప్రతి ఒక్కరు స్వార్థమైన ప్రార్థనలు చేయాలి. స్వార్థం మరియమ్మలో లేదు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ బతకాలి.' అని సూచించారు.

## తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

- పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ : నరేందర్‌రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్ 25 ( వెలుతురు):

కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు



హైదరాబాద్,డిసెంబర్ 25 ( వెలుతురు):

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ పాలక వర్గం

(మొదటి పేజీ తరువాయి..)

రాజమండ్రి,డిసెంబర్25(వెలుతురు):

విశాఖ డెయిరీ పాలక వర్గం బీజేపీలో చేరింది. రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో డెయిరీ ఛైర్మన్ ఆడారీ ఆనంద్‌తో పాటు డైరెక్టర్లు యలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి బీజేపీ కండువాలను కప్పుకున్నారు. రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి ఆడారి ఆనంద్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. వారి తండ్రితో మా నాన్నకు అవినాభావ సంబంధం ఉందన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత సిద్దాంతం, క్రమశిక్షణ అవలంబిస్తూ వారి ప్రాంతంలో పార్టీని బలోపేతం చెయ్యడానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, అలాగే దృఢ నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అంటూ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బీజేపీని ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 11వ ఆర్థిక శక్తి గా ఉన్న దేశాన్ని 5వ ఆర్థిక శక్తిగా ప్రధాని మోడీ తీర్చిదిద్దారన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ట్రైబల్ మహిళను రాష్ట్రపతి చేసిన బీజేపీ.. మహిళలను ఎంతగా గౌరవిస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలకు బీజేపీ శ్రీకారం చుట్టిందన్నారు. స్వతహాగా బీజేపీలో ప్రజలు చేరుతున్నారని.. 25 లక్షల మంది ప్రజలు పార్టీలో చేరారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. చిటికెడు మట్టి కూడా గత ప్రభుత్వం విదల్చలేదని విమర్శించారు. రాష్ట్రానికి పన్ను రాయితీలు, అమరావతి నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. గడిచిన 5 ఏళ్లలో రాక్షస విధ్వంసకర పాలన చూశామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కచ్చితంగా ఏపీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. సుపరిపాలన అందించడం వల్లే బీజేపీని వరుసగా మూడుసార్లు ప్రజలు గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. బీజేపీని మరో రెండు మూడు సార్లు అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బీజేపీకి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం సభలో ఎంపీ పురంధేశ్వరి మాట్లాడారు. కండువా వేసుకోవడమే కాదు.. బాధ్యతలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వాజ్‌పేయ్ జన్మదినోత్సవం రోజున చేరికలు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నాంది అంటూ ఆమె వ్యాఖ్యానించారు. వాజ్‌పేయ్ జీవిత ప్రస్థానంలో దేశాభివృద్ధికి, పార్టీ ఎదుగుదలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.మహనీయుల ఆశయాలను, సిద్దాంతాలను ఆచరణలో పెట్టిన రోజు వారికి అర్పించే నిజమైన నివాళులు అంటూ పేర్కొన్నారు. రాజకీయ ప్రజా జీవితంలోకి వచ్చే ప్రతి ఒక్కరూ వాజ్‌పేయ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచే విధంగా సర్వ శిక్షా అభియాన్ ద్వారా ఉచిత విద్యను ప్రవేశపెట్టిన మహనీయుడు వాజ్‌పేయ్ అంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల సభ్యత్వాలను బీజేపీ నమోదు చేయగలిగిందని వెల్లడించారు.

ప్రతి వర్గంలోనూ బీజేపీ పట్ల సదుద్దేశం ఉందన్నారు. దేశంలో ఉన్న 1500 పార్టీల్లోనూ బీజేపీ భిన్నమైనదని.. అందుకనే టీ అమ్ముకునే వ్యక్తి ప్రధాని కాగలిగారని .. సాధారణ ట్రైబల్ మహిళ రాష్ట్రపతి కాగలిగిందన్నారు. వాజ్‌పేయ్ అడుగుజాడల్లోనే ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టడానికి భారత ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. బీజేపీ నిమ్న కులాలకు, అట్టడుగు ప్రజలకు న్యాయం చేయడమే బీజేపీ అంతిమ లక్ష్యమని వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అందరికంటే ఎక్కువ గౌరవించింది బీజేపీ మాత్రమేనన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చింది బీజేపీనేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఇంటిని సైతం పవిత్ర స్థలంగా మార్చిన పార్టీ బీజేపీనేనని అన్నారు.బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది బీజేపీనే అని వెల్లడించారు. కులమతాలకు అతీతంగా బీజేపీ దేశాన్ని అభివృద్ధి చేసిందన్నారు. 33 శాతం మహిళా బిల్లును అమోదించేట్లు చేసిన ఘనత బీజేపీదేనని.. 65 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలు గుర్తు రాలేదన్నారు. బెజవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం విజయవంతం చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ అనేక సార్లు అవమానించిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలోనే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు భారతరత్న వచ్చిందన్నారు. బీసీ కమిషన్‌కు మోడీ ప్రభుత్వమే చట్టబద్ధత కల్పించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి స్పష్టం చేశారు.

# క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

- తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, డిసెంబర్ 25 ( వెలుతురు):

ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

# పార్శిల్‌లో డెడ్‌బాడీ కేసును ఛేదించిన పోలీసులు

- అమాయకుడిని హత్య చేసిన నిందితుడు
- అన్ని కోణాల్లో కేసు పరిశీలిస్తున్న పోలీసులు





పశ్చిమగోదావరి,డిసెంబర్ 25 ( వెలుతురు):

ఏపీలో డెబ్‌బాడీ పార్శిల్ కేసు అనేక మలుపులు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మొదట్లో సాగి తులిసి అనే మహిళ ఇంటికి డెడ్‌బాడీ పార్శిల్ రావడం తీవ్ర కలకలం రేపగా.. అసలు ఈ డెడ్ బాడీ ఎవరిది?.. ఎవరు హత్య చేశారు? అనేదానిపై పోలీసులు లోతైన విచారణ జరిపారు. చివరకు డెడ్ బాడీ ఎవరిదో గుర్తించారు. అలాగే నిందితుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే డెడ్ బాడీ గురించి పోలీసులు చేపట్టిన విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పనికోసం వచ్చిన వాడిని హతమార్చడాన్ని ఎవరూ జీర్ణించుకోలేని పరిస్థితి. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం యండగండిలో సాగి తలసి అనే మహిళ ఇంటికి పార్శిల్ వచ్చింది. దాన్ని తెరిచి చూడా అందులో ఉన్నదాన్ని చూసి సదరు మహిళ షాక్‌కు గురైంది. పార్శిల్‌గా డెడ్‌బాడీ రావడంతో మహిళ పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మృతదేహాన్ని గుర్తించడంలోనూ పోలీసులు పురోగతి సాధించారు. పార్శిల్‌గా వచ్చిన డెడ్‌బాడీ కాళ్ల గ్రామానికి చెందిన పర్లయ్యదిగా గుర్తించారు. అలాగే పర్లయ్యను హత్య చేసింది తులసి సోదరి భర్త శ్రీధర్ వర్మగా నిర్ధారించారు. ఈ క్రమంలో శ్రీధర వర్మ కోసం తీవ్రంగా గాలించిన పోలీసులు చివరకు అతడిని పట్టుకుని రహస్యంగా విచారణ చేపట్టారు. అయితే నిందుతుడు శ్రీధర్ వర్మ గురించి విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. శ్రీధర్ వర్మకు మూడు పేర్లు, ముగ్గురు భార్యలు ఉన్నట్లు తెలిసింది. శ్రీధర్ వర్మ రెండో భార్య అక్క సాగి తులసితో ఆస్థి వ్యవహారానికి సంబంధించి గొడవు నడుస్తున్నాయని.. ఈ క్రమంలో ఆమెను బెదరించడానికి పక్కా స్కెచ్‌తో పర్లయ్యను హత్య చేసి పార్శిల్‌గా పంపించినట్లు బయటపడింది. అయితే హత్య విషయంలోనూ నిందుతుడు ముందగానే పెద్ద ప్లాన్ వేసుకున్నాడు. ఇందులో భాగంగా రెండు శవపేటికలను తయారు చేయించాడు. అలాగే రోజు వారీ కూలీలైన పర్లయ్య, రాజులను పని ఇప్పిస్తానంటూ తీసుకెళ్లాడు. ముందుగా అనుకున్న ప్రకారం వారిలో ఒకరిని చంపి పార్శిల్ చేయాలని భావించాడు. అయితే రాజుకు కుటుంబసభ్యులు ఉన్నందును అతడిని చంపితే గొడవలు అవుతాయని భావించిన శ్రీధర్ వర్మ.. పర్లయ్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. పర్లయ్యకు కుటుంబసభ్యుల ఉన్నా వారు పట్టించుకోరని భావించిన శ్రీధర్.. అనుకున్న ప్రకారం పర్లయ్యను హతమార్చాడు. ఇదంతా మూడో భార్య ఇంట్లోనే జరిగినట్లు తెలుస్తోంది. మూడో భార్య ఇంట్లో పర్లయ్యను హత్య చేసి ఆపై తాను ముందు సిద్ధం చేసిపెట్టుకున్న శవపేటికలో మృతదేహాన్ని ఉంచాడు. స్వయంగా శ్రీధర్ వర్మనే కారులో పార్శిల్‌ను తీసుకెళ్లి తులసి ఇంట్లో పెట్టి.. ఓపెన్ చేసి పరారైనట్లు స్థానికులు చెబుతున్న మాట. అయితే ఈ మొత్తం వ్యహారంలో శ్రీధర్ వర్మ మూడో భార్య ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పర్లయ్య మృతిపై కాళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా ఉన్న పర్లయ్యను ఇంత దారుణంగా హత్య చేయడంతో వారు తట్టుకోలేకపోతున్నారు. అమాయకుడిని అన్యాయంగా చంపేశారని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అలాగే మూడో భార్య ఇంట్లో మరో శవపేటికను కూడా పోలీసులు గుర్తించారు. అసలు ఇంకో శవపేటికను శ్రీధర్ వర్మ ఎందుకు తీసుకువచ్చాడనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అలాగే నిందితుడి ఇంట్లో పోలీసులు సెర్చ్ చేయగా చేతబడి చేసే సామాగ్రి కూడా లభించడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు శ్రీధర్ వర్మ వృత్తి ఏంటి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ముఖ్యంగా తులసిని ఆస్తి కోసమే బెదిరించడానికి ఎలాంటి సంబంధం లేని పర్లయ్యను ఎందుకు హత్య చేశాడు అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే ఒకరిని హత్య చేయాలని భావించిన శ్రీధర్ వర్మ.. రెండు శవ పేటికలను ఎందుకు తయారు చేయించాడు? శ్రీధర్ వర్మ టార్గెట్ మరొకరు ఉన్నారా? కేవలం తులసిని బెదిరించడానికే ఇంత స్కెచ్ వేశాడా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు పోలీసుల విచారణకు శ్రీధర్ వర్మ సహకరించడం లేదని.. పోలీసులు వేస్తున్న ప్రశ్నలకు శ్రీధర్ వర్మ సరైన సమాధానాలు చెప్పడం లేదని తెలుస్తోంది. మొత్తానికి డెడ్ బాడీ పార్శిల్ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ఇందులో ఎవరెవరు ఉన్నారనే దానిపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com